ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

## పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం RNI No:/2023/87888

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
**పాత్రికేయులు కావలెను.**

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -71 పేజీలు - 08 వెల - 06/-

సోమవారం 23 జూన్ 2025

# యుద్ధంలోకి అమెరికా




## ఇరాన్‌లోని మూడు కీలక అణు కేంద్రాలపై అమెరికా 'మిడ్‌నైట్ హ్యామర్' పేరుతో దాడి

**ఫోర్డో, నతాంజ్, ఇస్ఫహాన్ అణు కేంద్రాలపై భీకర దాడులు**

**ఇరాన్‌లో అణు కార్యక్రమాన్ని నిర్వీర్యం చేయడమే ధ్యేయమని అమెరికా స్పష్టం**




2లో

**జూన్ 22 ( రిపబ్లిక్ న్యూస్ )**
ఇరాన్ అణు కార్యక్రమానికి గట్టి దెబ్బ తగిలేలా అమెరికా భారీ వైమానిక దాడులకు దిగింది. గత కొన్ని దశాబ్దాలలో ఇదే అతిపెద్ద వైమానిక చర్య అని భావిస్తున్నారు. ఇరాన్‌లోని ఫోర్డో, నతాంజ్, ఇస్ఫహాన్‌లలో ఉన్న కీలక అణు కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిపినట్లు అమెరికా రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సెత్ ధృవీకరించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రత్యక్ష ఆదేశాలతో 'ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్' పేరుతో చేపట్టిన ఈ చర్య "అద్భుతమైన, సంపూర్ణ విజయం" సాధించిందని ఆయన ఆదివారం ఒక విలేకరుల సమావేశంలో ప్రకటించారు."అధ్యక్షుడు ట్రంప్ రూపొందించిన ఈ ఆపరేషన్ సాహసోపేతమైనది, అద్భుతమైనది. అమెరికా నిరోధక శక్తి తిరిగి వచ్చిందని ఇది ప్రపంచానికి చాటింది. ఈ అధ్యక్షుడు మాట్లాడితే ప్రపంచం వినాలి" అని హెగ్సెత్ స్పష్టం చేశారు.

# చమురు ధరలు ఆకాశానికి ?

- హోర్ముజ్ జలసంధి మూసివేతకు ఇరాన్ పార్లమెంటు ఆమోదం...
- చమురు ధర భారీగా పెరిగే చాన్స్!
- ఇరాన్ అణుకేంద్రాలపై అమెరికా వైమానిక దాడులు
- హోర్ముజ్ జలసంధి మూసివేతకు ఇరాన్ పార్లమెంట్ ఓటు
- తుది నిర్ణయం తీసుకోనున్న సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్, ఖమేనీ
- "ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్" తో అణు స్థావరాలు ధ్వంసం అన్న ట్రంప్
- జలసంధి మూతపడితే చమురు ధరలు ఆకాశానికి

2లో






# జగన్‌పై కేసు

- సింగయ్య మృతి ఘటనలో నమోదు.. గుంటూరు ఎస్పీ ప్రకటన
- జగన్‌తో పాటు డ్రైవర్, మరికొందరు నేతల పేర్లు చేర్చిన పోలీసులు
- ఈ నెల 18న గుంటూరు ఏటుకూరు రోడ్డులో ప్రమాదం
- జగన్ కారు కింద సింగయ్య పడినట్లు వీడియో ఆధారాలున్నాయన్న ఎస్పీ
- అనుమతికి మించి కాన్వాయ్‌లో వాహనాలున్నాయని వెల్లడి

2లో

# 'సుపరిపాలనలో తొలి అడుగు'

- కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి సందర్భంగా నేడు ప్రత్యేక కార్యక్రమం
- కలెక్టర్లు, ఎస్పీలు, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు
- ఏడాది సంక్షేమం, అభివృద్ధిపై సమీక్ష, భవిష్యత్ లక్ష్యాలపై చర్చ

2లో



# నేడు కేబినెట్ భేటీ

- మధ్యాహ్నం 3గంటలకు
- సిఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం
- పంచాయతీ ఎన్నికలపై కీలక నిర్ణయం
- చర్చకు రానున్న బనకచర్ల రాజీవ్ యువవికాసం




హైదరాబాద్: **జూన్ 22 ( రిపబ్లిక్ న్యూస్ )**
రా ష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సోమవారం జరిగే మంత్రివ ర్గ సమావేశంలో కీలక నిర్ణయం తీ సుకునే అవకాశం ఉంది. గ్రామ పం చాయతీ ఎన్నికలు, జిల్లా మండల పరిషత్ ఎన్నికల్లో వేటికి ముందుగా నిర్ణయించాలనే అంశంపై స్పష్టత రా నున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం మధ్యాహ్నం 3 గంటలకుమిగతాది 2లో...



# మురుగన్ తోడుగా ముందుకు వెళ్దాం...!

## ధర్మ పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడుదాము

మధురైలో మురుగ భక్తర్గళ్ మానాడు కార్యక్రమంలో

పాల్గొని ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్





2లో

'సజ్జనుడికి వచ్చే కోపం చాలా భయంకరంగా ఉంటుంది. నీతిగా, నిజాయతీగా జీవితాన్ని కొనసాగించే వారిని అమాయకులుగా భావించి దాడి చేస్తే.. ఫలితాలు తీవ్రంగా ఉంటాయి. ధర్మం కోసం నిలబడే ప్రతి అడుగు మనల్ని విజయతీరాలకు చేరుస్తుంది' అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు.



# మోదీ నేతృత్వంలో అద్భుత ప్రగతి

- ప్రపంచంలో బలమైన ఆర్థిక శక్తిగా భారత్
- ఉగ్ర పాక్‌కు క్షిపణి దాడులతో సమాధానం
- బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి: కిషన్ రెడ్డి

హైదరాబాద్: **జూన్ 22 ( రిపబ్లిక్ న్యూస్ )**
ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ సర్కారు 11 ఏళ్లుగా నీతిమంతమైన, పారదర్శక, సమర్థ పాలన అందిస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. విదేశీ, ఐటీ, రక్షణ రంగ ఎగుమతుల్లో ప్రపంచ దేశాలతో పోటీ పడుతూ బలమైన ఆర్థిక శక్తిగా భారత్ ఎదుగుతోందని తెలిపారు. నేడు ప్రపంచ దేశాలు ఏ సమావేశం నిర్వహించినా భారత ప్రధానిగా మోదీ ముందు వరుసలో నిలబడే స్థాయికి మన దేశం ఎదిగిందని పేర్కొన్నారు. మోదీ నాయకత్వంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడి 11 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సికింద్రాబాద్‌లోనిమిగతాది 2లో...

# మురుగన్ తోడుగా ముందుకు వెళ్దాం...!

**జూన్ 22 ( రిపబ్లిక్ న్యూస్ )**

దేశంలో అత్యధికులు హిందువులే అయినా వారి ధర్మం గురించి వారు మాట్లాడకూడదు. ఆచారం మంటగలిపినా నోరెత్తకూడదు. నమ్మకం మీద వెక్కిరింతలు చేసినా గొంతు ఎత్తకూడదు. భావోద్వేగాలను రెచ్చగొట్టినా ఎదిరించకూడదు అంటే ఎలా అని ప్రశ్నించారు. మధురైలోని అమ్మతిడల్ ప్రాంగణంలో హిందూ మున్నాని సంస్థ నిర్వహించిన మురుగ భక్తర్గళ్ మానాడు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రసంగించారు.



ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "లౌకిక వాదం ముసుగులో కొందరు... హిందువుల మత ఆచారారాలను వెక్కిరిస్తారు. ఇతర మతాల గురించి మాట్లాడేకంటే, హిందువుల ఆచారాలంటే వారికి ఎనలేని ఏహ్యత. ఈ దేశంలో ఏం జరిగినా హిందువులు నోరెత్తకూడదు అనేలా ప్రసంగాలు ఇస్తారు. దానికే సెక్యులరిజం అని పేరు పెడతారు. ఇదేమీ తీరు. సెక్యులరిజం అంటే ప్రత్యేకంగా హిందువులకే సంబంధించినది మాత్రమే కాదు. ఏ మతంలో తప్పు జరిగినా ప్రశించాలి. సూడో సెక్యులరిస్టులకు మాత్రం కేవలం హిందువులు మాత్రమే కనిపించడం శోచనీయం.

## విభజన ఆలోచన నాయకులతో చాలా ప్రమాదం

ధర్మం అంటే దుష్ట శక్తులపై పోరాటం. అందరినీ సమానంగా చూడటమే ధర్మం. ఒక పార్టీ నాయకుడు మురుగ భక్తర్గళ్ మానాడు సభను తమిళనాడులో ఎందుకు చేస్తున్నారు? గుజరాత్ లేదా ఉత్తరప్రదేశ్ లో ఎందుకు చేయట్లేదు అని అడుగుతున్నాడు.? ఇది చాలా ప్రమాదకరమైన వాదన. ఎక్కడ ధర్మం దారి తప్పితే అక్కడే పోరాటం ఉంటుంది. కావాలనే ఉత్తరాదితో పోలుస్తూ సమస్యను పక్కదారి పట్టించడమే కాదు.. ప్రజల్లో విభజనవాదం తీసుకురావాలనే కుట్ర దీనిలో ఉంది. ఇలాంటి విభజన ఆలోచనలు ఉన్నవారు చాలా ప్రమాదం. ఇలాంటి వారు రేపు శివునిపై, అమ్మవారిపై కూడా ప్రశ్నలు వేస్తారు. దేశంలో ఎక్కడ ధర్మం దారి తప్పినా అక్కడ సంఘటితంగా పోరాడటం కచ్చితంగా చేయాల్సిన పని.

## నేను నా మతాన్ని మనసారా ఆరాధిస్తాను

నేను పదహారు ఏటే శబరిమల వెళ్లినవాణ్ణి. థైపూసం సందర్భంగా తిరుత్తణిలో భక్తుల పోటును చూశాను. విభూతి పెట్టుకొని స్కూల్‌కి వెళ్లినవాడిని. నేను నా మతాన్ని మనసారా ఆరాధిస్తాను. అలాగే ఇతర మతాలను సంపూర్ణంగా గౌరవిస్తాను. ఈ దేశంలో ఒక క్రైస్తవుడు, ముస్లిం వారి మతాలను గౌరవించవచ్చు. కానీ హిందువు తన మతాన్ని ఆచరిస్తూ, నమ్మకాలను ముందుకు తీసుకెళ్తే మాత్రం అభ్యంతరం? హిందు ధర్మాన్ని, హిందూ దేవతలను చులకన చేస్తారు. ప్రపంచపు తొలి విప్లవ నాయకుడు మురుగన్. మురుగన్‌కు బేధభావం లేదు. అందరూ సమానమే. మధురైలో పార్వతి దేవి స్వరూపం మీనాక్షీ అమ్మవారు... శివుడు సుందరేశ్వరిని రూపంలో కొలువయ్యారు. వారి కుమారుడు కార్తికేయుడు ఇక్కడే కొలువై ఉన్నారు. షష్ట షణ్ముఖ క్షేత్రాల్లో తొలిది, ఆరవది ఈ ప్రాంతంలోనే ఉంది. ఇదో ఆధ్యాత్మిక మారుతాలతో విరాజిల్లే భూమి.

## దుష్ట శక్తులకు కొందరు మద్దతునిస్తున్నారు

మీనాక్షి అమ్మవారు కొలువైన పట్టణం మధురై. పార్వతీదేవి స్వరూపం అయిన మీనాక్షి అమ్మవారి ప్రసాదం మధురై. వేదాలకు నెలవైన భూమి మధురై. హిందువుల పవిత్రభూమి మధురై. అలాంటి గొప్ప భూమిలో ధర్మం కోసం నిలబడ్డట్టి, ఆ శివపార్వతుల పుత్రుడు మురుగన్ ఆశీస్సులతో ఈ గొప్ప కార్యక్రమానికి రావడం మరపురాని అనుభూతి. మీనాక్షి అమ్మవారి ఆలయానికి రోజూ వెళ్తున్నాం. అక్కడ అమ్మవారి ఆశీర్వాదం పొందుతున్నాం. కుంకుమ తీసుకుంటున్నాం. ప్రసాదం తింటున్నాం. కానీ%ఔ% ఈ తరం తెలుసుకోలేని నిజం ఒకటి ఉంది. ఒకానొక సమయంలో మధురై ధ్వంసమైంది. ప్రకాశించాల్సిన ఆలయంలో వెలుతురు లేదు. కుంకుమ ఇవ్వాల్సిన ఆలయంలో పండితులు కనుమరుగు అయ్యారు. పూజలు జరగలేదు. ఆలయాన్ని మూసివేశారు. 14వ శతాబ్ద ప్రారంభంలో మధురైను మాలిక్ కపూర్ దోచుకున్నాడు. ఆ తర్వాత 60 సంవత్సరాల పాటు మీనాక్షి ఆలయం మూసివేయబడింది. అలాంటి మధురై చీకటి కాలంలో.. 14వ శతాబ్దం చివర్లో మళ్లీ విజయనగర యువరాజు కుమార కంబణన్ ఇక్కడ వెలుగులు తీసుకొచ్చారు. మన విశ్వాసాన్ని ఎవరూ నిలువరించలేరు. మన సంప్రదాయం బలమైనది. ధర్మం నిగూఢమైనది.

స్వయంగా ఆ శివపుత్రుడి వివాహం జరిగిన ఈ నేలను మళ్లీ అపవిత్రం చేసేందుకు ఇప్పుడు కొన్ని శక్తులు బలంగా ప్రయత్నిస్తున్నాయి. వినాశకాలే విపరీత బుద్ధి అని ఇక్కడ పాలకులు కూడా ఆ శక్తులకు మద్దతు తెలుపుతున్నాయి.

## పవిత్రమైన పురాతన భూమికి రావడం గొప్ప అదృష్టం

ఏథెన్స్ కంటే పురాతనమైన నగరం మధురై. జనసేన పార్టీ పెట్టినప్పుడు ఇలాంటి గొప్ప రోజు ఒకటి వస్తుంది అనుకోలేదు. నాకు ఎంతో నచ్చే గొప్ప నేల. సంస్కృతి సంప్రదాయాల పుట్టినిల్లు అయిన మధురై లాంటి నగరంలో ఇలాంటి గొప్ప సదావకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. శ్రీ ముత్తు రామలింగ దేవర్ ప్రజల కోసం పోరాడిన ప్రాంతం నుంచి ఈ కార్యక్రమం మొదలుకావడం, మనమంతా ఐక్యం కావడం మురుగన్ దయవల్లనే అని నమ్ముతాను. జనమంతా ఒక్కటే, అందరికీ ఒకే చట్టం అని నినదించిన ముత్తు రామలింగ దేవర్ స్ఫూర్తి ఆచరణీయం. మురుగన్‌ను నమ్మితే విజయం తథ్యం. మురుగన్‌ను నమ్మితే ఎదుగుదల సుసాధ్యం. మురుగన్‌ను నమ్మితే శక్తి వస్తుంది. స్కంధ షష్టి కవచం మన మనస్సును ఉక్కుగా చేస్తుంది. మన జీవితాన్ని మధురంగా మార్చుతుంది

## మార్పు తథ్యం

ఎలుకల సంఖ్య ఎంత ఉన్నా, నాగు పాము శబ్దానికి ఎలుకలు వాటంతట అవే పరుగు తీస్తాయి. అలాగే మన శత్రువులు ఎంత మంది ఉన్నా మురుగన్ తండ్రి శివుడి మెడలోని నాగుని చూసే పారిపోతారు. "అచమిల్లై అచమిల్లై అచమ్ ఎన్నతు ఇల్లయే" అనే మహాకవి భారతీయర్ మాటలు నాకు నిత్యం ధైర్యాన్ని ఇస్తాయి. రోడ్డంతా గతుకులు, చేతిలో దీపం లేదు.. అన్న పంక్తులు కూడా ఈ మాటలకు దగ్గరగా ఉంటాయి. మార్పు కావాలంటే ధైర్యం ఉండాలి. కొందరు కుత్సిత ఆలోచనలు చేసినా మురుగన్ ధర్మం ఆగదు. కార్తికేయుడిగా పిలిచినా, సుబ్రమణ్యేశ్వర స్వామిగా పిలిచినా, మురుగున్ గా కొలిచినా భక్తులకు ఆయన చూపే దారి, చెప్పే ధర్మం ఓ గొప్ప విజయానికి చూపే మార్గంగా భావిస్తాం. మార్పు అనేది తీసుకురావడం కష్టం కాదు. కానీ ఓర్పు కావాలి. దానికి మనమంతా సంసిద్ధులై ఐక్యంగా ముందుకు వెళ్లాలి. మార్పు తథ్యం. అనుకున్నది సాధిస్తాం." అన్నారు. ఈ సభలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ నైనార్ నాగేంద్రన్, బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు శ్రీ అన్నామలై, బీజేపీ యూత్ స్పోర్ట్స్ విభాగం నేత శ్రీ అమర్ ప్రసాద్ రెడ్డి, ఆర్ ఎస్ ఎస్ క్షేత్ర సంచాలక్ శ్రీ వన్నిరాజన్, హిందూ మున్నాని సంస్థ అధ్యక్షులు శ్రీ కదేశ్వర సుబ్రమణియం, తదితరులు పాల్గొన్నారు.



# నేడు కేబినెట్ భేటీ

(మొదటి పేజి తరువాయి)

సచివాలంయలో మంత్రివర్గ సమావే శం జరుగనున్నది. ఈ సమావేశం లో రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై చర్చించనున్నారు. స్థాని క సంస్థల ఎన్నికలు, బనకచర్ల ప్రా జెక్ట్, రాజీవ్ యువ వికాసం, రైతు భరోసా తదితర అంశాలపై చర్చించనున్నట్లు సమాచారం. కేబినెట్ స మావేశంలో జిల్లా పరిషత్, మండల పరిషత్, పంచాయతీ స్థాయిలో జరి గే ఎన్నికల షెడ్యూల్‌పై ప్రాథమిక చర్చ జరిగే అవకాశం ఉంది. తద్వా రా స్థానిక సంస్థల పాలనను మరిం త బలోపేతం చేయాలనే ప్రభుత్వ యోచిస్తున్నట్లు తెలిసింది. మంత్రివ ర్గ సమావేశం నిర్ణయాల ద్వారా ప్ర జల సంక్షేమానికి ఉపయోగపడే నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

# మోదీ నేతృత్వంలో అద్భుత ప్రగతి

జ

ఇంపీరియల్ గార్డెన్‌లో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో ఆదివారం వికసిత్ భారత్ సంకల్ప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలో స్వచ్ఛభారత్ టాయిలెట్ నుంచి చంద్రమండలంలో త్రివర్ణ పతాకం ఎగురవేసే వరకు ప్రతి రంగంలో అద్భుత ప్రగతి సాధించామని పేర్కొన్నారు. యూపీఏ హయాంలో రోజూ మీడియాలో కుంభకోణాలే పతాక శీర్షికల్లో ఉండేవని విమర్శించారు. కేంద్రం నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. అమెరికా రోడ్లను తలదన్నేలా నేడు మన దేశంలో జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందని తెలిపారు. హైదరాబాద్ నుంచి ఏ నగరానికి వెళ్లడానికైనా ప్రపంచ స్థాయి రోడ్లు ఉన్నాయని వివరించారు.తెలంగాణలోని 32 జిల్లాలను జాతీయ రహదారులతో అనుసంధానం చేశామని వెల్లడించారు. రూ.వేల కోట్లు వెచ్చించి రాష్ట్రంలోని 40 రైల్వే స్టేషన్లను ఏకకాలంలో ఆధునీకరిస్తున్నామని తెలిపారు. గతంలో దేశంలోని అన్ని నగరాల్లో పాకిస్థాన్ ఐఎసఐ ఏజెంట్లను పెట్టుకునేదని కిషన్‌రెడ్డి తెలిపారు. ఎన్ని దాడులు జరిగినా నాటి ప్రభుత్వం పాకిస్థాన్‌ను ఏమీ చేయలేని దుస్థితిలో ఉండేదన్నారు. నేడు సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్, ఆపరేషన్ సింధూర్ లాంటి దాడులతో పాకిస్థాన్‌కు వణుకు పుట్టిస్తున్నామని చెప్పారు. పాకిస్థాన్ నుంచి ఒక్క డ్రోన్ వచ్చినా.. తాము బ్రహ్మోస్ క్షిపణితో సమాధానం చెబుతామని హెచ్చరించారు. పాలన చేతగాక, హామీలు అమలు చేయలేక సీఎం రేవంత్ రెడ్డి చేతులెత్తేశారని కిషన్‌రెడ్డి విమర్శించారు. అప్పులు ఇచ్చేవారు, తనను నమ్మేవారు లేరని బాధ్యతల నుంచి తప్పించుకుంటున్నారని ధ్వజమెత్తారు. సోనియా మాటలు, ఆరు గ్యారెంటీలను నమ్మి కాంగ్రెసకు ఓటు వేస్తే.. ప్రజలను మోసం చేశారని విమర్శించారు. మహిళలు, రైతులు, నిరుద్యోగులు, దళితులకు డిక్లరేషన్ల పేరుతో హామీలు ఇచ్చి.. వెన్నుపోటు పొడిచారని ధ్వజమెత్తారు. ఎన్నో పోరాటాలు, త్యాగాలతో తెచ్చుకున్న తెలంగాణ ఒక కుటుంబం చేతిలో బలి అయిందని విమర్శించారు. ధనికరాష్ట్రంగా మొదలై రూ.లక్షల కోట్ల అప్పులపాలైందన్నారు. అవినీతి, దోపిడీ, కుంభకోణాలు, అహంకారం, కుటుంబ పాలనతో తెలంగాణను దెబ్బతీశారని మండిపడ్డారు. నాలుగు కోట్ల మంది ఆకాంక్షలను నెరవేర్చడంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ విఫలమయ్యాయని ధ్వజమెత్తారు. తెలంగాణ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రాష్ట్రంలో కాషాయజెండా ఎగరడం ఖాయమన్నారు.

# జగన్‌పై కేసు

గుంటూరు **జూన్ 22 ( రిపబ్లిక్ న్యూస్ )**

మాజీ ముఖ్యమంత్రి జగన్ పల్నాడు పర్యటన సందర్భంగా జరిగిన రోడ్డు ప్రమాదంలో సింగయ్య అనే వృద్ధుడి మృతికి సంబంధించిన కేసులో సంచలన పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో జగన్ ను నిందితుడిగా చేర్చినట్లు గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ సంచలన ప్రకటన చేశారు. ఆదివారం రాత్రి గుంటూరులోని ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ కేసుకు సంబంధించిన కీలక వివరాలను తెలిపారు.

ఈ నెల 18వ తేదీన మాజీ ముఖ్యమంత్రి జగన్ పల్నాడు పర్యటన సందర్భంగా గుంటూరులోని ఏటుకూరు రోడ్డు బైపాస్ వద్ద ఈ దురదృష్టకర సంఘటన జరిగిందని ఎస్పీ వివరించారు. రోడ్డు పక్కన తీవ్ర గాయాలతో పడి ఉన్న సింగయ్య అనే వృద్ధుడిని గుర్తించి ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారని తెలిపారు. వెంగళాయపాలెం గ్రామానికి చెందిన సింగయ్య మృతిపై ఆయన భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మొదట కేసు నమోదు చేసినట్లు చెప్పారు.అనంతరం, ఈ ఘటనపై లోతుగా దర్యాప్తు చేపట్టామని, ఇందులో భాగంగా సీసీటీవీ ఫుటేజ్‌లు, డ్రోన్ కెమెరా దృశ్యాలు, ఘటనా స్థలంలో ఉన్నవారు తీసిన వీడియోలను క్షుణ్ణంగా పరిశీలించామని ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. "లభించిన ఒక వీడియోలో... మృతుడు సింగయ్య మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రయాణిస్తున్న ఫార్చ్యూనర్ వాహనం కింద పడిపోవడం, వాహనం టైరు ఆయనపై నుంచి వెళ్లినట్లు స్పష్టంగా ఉంది" అని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కీలక ఆధారాల నేపథ్యంలో, తాము కేసు సెక్షన్లను మార్చి, భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 105 (నిర్లక్ష్యం కారణంగా మరణానికి కారణమవడం), సెక్షన్ 49 కింద కేసు నమోదు చేశామని వివరించారు.

# యుద్ధంలోకి అమెరికా

అమెరికా రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సెత్ తో పాటు జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ఛైర్మన్ ఎయిర్ ఫోర్స్ జనరల్ డాన్ కెయిన్ కూడా వివరాలు వెల్లడించారు. ఫోర్డో, నతాంజ్, ఇస్ఫహాన్ నగరాల్లోని ఇరాన్ అణు కేంద్రాలు ఈ దాడుల్లో తీవ్రంగా దెబ్బతిన్నాయని, విధ్వంసం అంచున ఉన్నాయని ప్రాథమిక నష్ట అంచనా నివేదికలు చెబుతున్నాయని వారు తెలిపారు. తుది అంచనా ఇంకా కొనసాగుతోందని వారు పేర్కొన్నారు. "మేము ఇరాన్ అణు కార్యక్రమాన్ని ధ్వంసం చేశాం" అని హెగ్సెత్ అన్నారు. "ఈ ఆపరేషన్ ఇరాన్ సైనికులు లేదా ప్రజలను లక్ష్యంగా చేసుకోలేదు" అని ఆయన స్పష్టం చేశారు. "ఈ మిషన్ ఇరాన్ లో ప్రభుత్వ మార్పు కోసం కాదు. ఇరాన్ ప్రభుత్వాన్ని కూల్చడం మా లక్ష్యం కాదు. ఇరాన్ అణు కార్యక్రమం వల్ల మా జాతీయ ప్రయోజనాలకు ఎదురయ్యే ముప్పును నిర్వీర్యం చేయడానికే అధ్యక్షుడు (డొనాల్డ్ ట్రంప్) ఈ కచ్చితమైన ఆపరేషన్‌కు అనుమతించారు" అని హెగ్సెత్ వివరించారు. దాడి అనంతరం శాంతి చర్చల కోసం ఇరాన్‌కు బహిరంగంగా, అంతర్గతంగా సందేశాలు పంపుతున్నామని కూడా ఆయన తెలిపారు. శాంతి కోసం ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని నిలిపివేయాలని అధ్యక్షుడు ట్రంప్ పలుమార్లు కోరినప్పటికీ, ఇరాన్ పట్టించుకోలేదని హెగ్సెత్ గుర్తుచేశారు.భూగర్భ అణు కేంద్రాలపై భారీ బాంబులు, క్షిపణులుఈ ఆపరేషన్‌లో భాగంగా, ఏడు %దీ%-2 స్పిరిట్ బాంబర్లు మొత్తం పద్నాలుగు 30,000 పౌండ్ల బరువున్న జీబీయూ-57 భారీ విధ్వంసక బాంబులను (%మీగ్రాం%) జారవిడిచాయి. ఇవి భూగర్భంలో లోతుగా నిర్మించిన ఫోర్డో, నతాంజ్ అణు కేంద్రాలపై పడినట్లు సమాచారం. ఇస్ఫహాన్‌లోని లక్ష్యాలపై జలాంతర్గామి నుంచి టోమాహాక్ క్రూయిజ్ క్షిపణులను ప్రయోగించారు. ఇక్కడ ఇరాన్ భారీ మొత్తంలో అధిక శుద్ధి చేసిన యురేనియం నిల్వ చేసిందని అమెరికా వర్గాలు తెలిపాయి."ప్రపంచంలో మరే ఇతర సైనిక శక్తి ఇలాంటి చర్యను చేపట్టలేదు" అని జనరల్ డాన్ కెయిన్ అన్నారు. "చాలా తక్కువ సమాచార మార్పిడితో, ప్రత్యర్థిని జాగ్రత్తగా ఏమార్చే వ్యూహాలతో ఈ ఫలితాలు సాధించాం" అని ఆయన వివరించారు. ఈ దాడుల్లో 125కి పైగా విమానాలు, సహాయక విభాగాలు పాలుపంచుకున్నాయని, వీటిలో స్టెల్త్ ఫైటర్లు, నిఘా విమానాలు, గాలిలో ఇంధనం నింపే ట్యాంకర్లు ఉన్నాయని జనరల్ కెయిన్ తెలిపారు. "అమెరికా చరిత్రలో ఇదే అతిపెద్ద %దీ%-2 ఆపరేషన్, ప్రపంచంలో రెండో అతిపెద్దది" అని ఆయన పేర్కొన్నారు.

# చమురుధరలు ఆకాశానికి?

## హార్ముజ్ జలసంధి మూసివేతకు ఇరాన్ పార్లమెంటు ఆమోదం...

హైదరాబాద్: **జూన్ 22 ( రిపబ్లిక్ న్యూస్ )**

ఇరాన్ అణు కేంద్రాలపై అమెరికా జరిపిన దాడులకు ప్రతీకారంగా, ప్రపంచంలోని అత్యంత కీలకమైన చమురు రవాణా మార్గాలలో ఒకటైన హార్ముజ్ జలసంధిని మూసివేయాలన్న ప్రతిపాదనకు ఇరాన్ పార్లమెంట్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఆదివారం జరిగిన ఓటింగ్‌లో పార్లమెంట్ సభ్యులు ఈ నిర్ణయానికి మద్దతు పలికినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే, ఈ విషయంలో తుది నిర్ణయం దేశ అత్యున్నత జాతీయ భద్రతా మండలి (సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్) మరియు దేశ అత్యున్నత నాయకుడు అయతొల్లా అలీ ఖమేనీలదేనని స్పష్టమవుతోంది. పార్లమెంట్ ఓటింగ్ కేవలం ఒక సిఫారసు మాత్రమే.

"హార్ముజ్ జలసంధిని మూసివేయాలనే నిర్ధారణకు పార్లమెంట్ వచ్చింది. అయితే, దీనికి సంబంధించిన తుది నిర్ణయం సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ చేతిలో ఉంది" అని పార్లమెంట్ జాతీయ భద్రతా కమిషన్ సభ్యుడు, రెవల్యూషనరీ గార్డ్స్ కమాండర్ ఇస్మాయిల్ కౌసరి ఆదివారం ప్రకటించినట్లు అల్ అరేబియా, జెరూసలేం పోస్ట్ పత్రికలు తెలిపాయి.పార్లమెంట్ ఆమోదంతో, హార్ముజ్ జలసంధి మూసివేతకు సంబంధించిన తుది చర్యను అయతొల్లా ఖమేనీ ఆమోదించాల్సి ఉంటుంది. ఇది ఆదివారం నాడే జరిగే అవకాశం కూడా ఉంది. హార్ముజ్ జలసంధి అనేది పర్షియన్ గల్ఫ్‌ను గల్ఫ్ ఆఫ్ ఒమన్ మరియు అరేబియా సముద్రంతో కలిపే ఒక ఇరుకైన జలమార్గం. దీని ఇరుకైన ప్రదేశంలో వెడల్పు సుమారు 21 మైళ్లు కాగా, ఇరువైపులా రెండు మైళ్ల వెడల్పుతో రెండు నౌకా రవాణా మార్గాలున్నాయి. ప్రపంచ చమురు వాణిజ్యంలో దాదాపు 20 శాతం ఈ జలసంధి గుండానే సాగుతుంది.ఒకవేళ ఇరాన్ ఈ జలసంధిని మూసివేస్తే, తక్షణమే ముడి చమురు ధరలు 30 నుంచి 50 శాతం పెరిగే అవకాశం ఉందని, అదేవిధంగా గ్యాసోలిన్ ధరలు గ్యాలన్‌కు 5 డాలర్ల వరకు పెరగవచ్చని కొందరు నిపుణులు హెచ్చరిస్తున్నారు. హార్ముజ్ జలసంధిని మూసివేయడమంటే, నౌకల రాకపోకలను అసాధ్యంగా మార్చడమే. ఇరాన్ నౌకాదళం జలాల్లో మైన్‌లను అమర్చడం ద్వారా లేదా ట్యాంకర్లపై క్షిపణులతో దాడులు చేయడం ద్వారా ఈ మార్గాన్ని అడ్డగించవచ్చు. 1980లలో ఇరాన్-ఇరాక్ యుద్ధ సమయంలో, ఇరాన్ చమురు ట్యాంకర్లు మరియు చమురు లోడింగ్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకుంది. ఆ చర్యలు జలసంధిని పూర్తిగా అడ్డుకోనప్పటికీ, నౌకా రవాణా బీమా ప్రీమియంలు విపరీతంగా పెరగడానికి, సముద్ర ట్రాఫిక్ ఆలస్యం కావడానికి కారణమయ్యాయి. ఇరాన్ చాలాకాలంగా హార్ముజ్ జలసంధిని మూసివేయగలమని, దీనిని ఉద్రిక్తతలు పెంచడానికి చివరి అస్త్రంగా పరిగణిస్తోందని చెబుతూ వస్తోంది.

# 'సుపరిపాలనలో తొలి అడుగు'

**జూన్ 22 ( రిపబ్లిక్ న్యూస్ )**

ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం తమ తొలి ఏడాది పాలనపై సమగ్ర సమీక్ష నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన రేపు (జూన్ 23) అమరావతిలో కీలక సమావేశం జరగనుంది. పాలనాపరమైన అంశాలు, సాధించిన ప్రగతి, భవిష్యత్ కార్యాచరణపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించనున్నారు. 26 జిల్లాల నుంచి హాజరయ్యే అధికారులతో సమావేశం ముగిసిన అనంతరం, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు అందరితో కలిసి అక్కడే ఏర్పాటు చేసిన విందులో పాల్గొంటారు.వాస్తవానికి, కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న జూన్ 12వ తేదీనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని తొలుత భావించారు. అయితే, అహ్మదాబాద్ సమీపంలో జరిగిన ఘోర విమాన ప్రమాదం కారణంగా ఈ కార్యక్రమాన్ని వాయిదా వేయాల్సి వచ్చింది. ఇప్పుడు, రేపటి సమావేశంలో గత ఏడాది కాలంలో చేపట్టిన పాలనా సంస్కరణలు, తీసుకొచ్చిన మార్పులు, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, రాష్ట్రాభివృద్ధికి చేసిన కృషిని ప్రభుత్వం సమగ్రంగా సమీక్షించుకోనుంది.ఈ సమావేశంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, వివిధ శాఖల అధిపతులు (హెచ్‌ఓడీలు), ప్రభుత్వ కార్యదర్శులు, మంత్రులు, శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు పాల్గొంటారు. తొలి ఏడాది సాధించిన ప్రగతిని వివరిస్తూ, రెండో ఏడాదిలో చేపట్టాల్సిన కార్యక్రమాలు, నిర్దేశించుకోవాల్సిన లక్ష్యాలపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించనున్నారు. రాబోయే నాలుగేళ్లలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంతో పాటు, అభివృద్ధి లక్ష్యాలను ఎలా సాధించాలనే అంశంపై కూలంకషంగా చర్చించనున్నారు.గత ప్రభుత్వ హయాంలో ఎదురైన ఆర్థిక, పాలనాపరమైన సవాళ్లను అధిగమించి, రాష్ట్రాన్ని పునర్నిర్మాణ పథంలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. స్వల్పకాలిక అభివృద్ధి లక్ష్యాలతో పాటు, 'వికసిత ఆంధ్రప్రదేశ్' సాధన కోసం 'స్వర్ణాంధ్ర ఏ2047' వంటి దీర్ఘకాలిక ప్రణాళికలను కూడా ప్రభుత్వం రూపొందించి అమలు చేస్తోంది. పోలవరం ప్రాజెక్టు, అమరావతి రాజధాని నిర్మాణం, రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు, పెట్టుబడులను ఆకర్షించడం, 20 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం వంటి కీలక అంశాలపై ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం.

## ప్రభుత్వ విధానాల వల్ల గ్రామీణ ప్రాంత ప్రజల పరిస్థితి దారుణంగా ఉంది - సిఐటియు




**ఓర్వకల్లు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 22)**ఓర్వకల్లు మండలం కేతవరం గ్రామంలోని గ్రామీణ స్థానిక సర్వే సందర్భంగా సేమ్ టు యు గ్రామీణ సమగ్ర శ్రామిక సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు జి శ్రీధర్ ఓల్డ్ సిఐటియుఉపాధ్యక్షులు కే రామకృష్ణ మాట్లాడుతూ స్థానిక కేతవరం గ్రామంలోని గ్రామ ప్రజల పరిస్థితి చాలా దుర్భాగంగా ఉపాధి లేదు కుటుంబాలను పోషించుకోలేక సగం రోజులు వ్యవసాయ కూలీలు గా మిగతా రోజులు గ్రానైట్ కార్మికులుగా మిగతా రోజులు లోడింగ్ అన్లోడింగ్ ఆటోలు వేసుకుంటూ జీవనం చేసుకుంటున్న కేతవరం గ్రామ ప్రజల పరిస్థితి చాలా దుర్మార్గంగా ఉందని సిఐటియు దృష్టికి సమస్యలు రావడం అనేది జరిగింది దీన్ని అంతటికి కారణం ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు మాత్రమే వారి యొక్క పరిస్థితికి కారణమని ప్రభుత్వ అధికారులకు కానీ కేతవరం గ్రామంలో ప్రజలు అనుభవిస్తున్న జీవితాన్ని చూస్తే ఎవరికైనా గుండె తరుచుకుపోతుంది ఎన్నికల ముందు ప్రభుత్వ లు మీ గ్రామానికి అన్నీ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి గ్రామ ప్రజల ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ గ్రామాన్ని గాలికి వదిలేస్తున్న ప్రభుత్వాలు సిఐటియు గా ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నాం ఇప్పటికైనా కేతవరం గ్రామంలో ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని ఉపాధి హామీ పథకాన్ని తక్కువగా ఇస్తున్న వేతనాన్ని పెంచాలని గ్రామాన్ని గ్రామ ప్రజల అన్ని విధాలుగా ఆదుకోవాలని అలాగే కేతవరం గ్రామానికి రోడ్లు త్వరగా పూర్తి చేయాలని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో కేతవరం గ్రామం శాఖ సిఐటియు నాయకులు గ్రామీణ శ్రామిక సర్వేలో పాల్గొన్నారు

## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.






**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 22)**దకర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## పి.జస్వంత్ 9వ జన్మదినోత్సవం సందర్భంగా మానవతా నిలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం.



**పాములపాడు జూన్ 22 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, మిట్టకందాల గ్రామానికి చెందిన పి.నాగశేషులు, పి.శేషమ్మ ల మనుమడు పి.నాగన్న, పి.లక్ష్మి ల కుమారుడు పారుమంచాల. జస్వంత్ 9వ జన్మదినోత్సవం సందర్భంగా ఎస్.ఆర్.బీ.సీ కాలనీలోని, మానవతా నిలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

అనంతరం పి.జస్వంత్, తల్లిదండ్రులు పి.నాగన్న, పి.లక్ష్మి లు వృద్ధాశ్రమంలోని ముసలి వాళ్లకు భోజనము, అరటి పండ్లు, పెరుగు వడ్డించడం జరిగింది. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మా కుమారుని జన్మదినోత్సవం అనాధ వృద్ధుల మధ్య నిర్వహించడం చాలా సంతోషించదగిన విషయం అన్నారు. కన్నా కుమారుల, కుమార్తెల, బంధువుల ఆదరణ లేని అనాధ ముసలి వాళ్ళ కోసం మానవతా నిలయం వరకు నిలయం వృద్ధాశ్రమాన్ని ఏర్పాటుచేసి, వారికి ఆశ్రయాన్ని కల్పించిన గొప్ప సమాజ సేవకుడు బేతం.యుగంధర్ ను అభినందించారు.

## కష్టపడి పని చేసే వారిని వైయస్సార్సీపి పార్టీ గుర్తిస్తుంది

### ఎస్ వి మోహన్ రెడ్డి



**కర్నూలు ప్రతినిధి జూన్ 22 (రిపబ్లిక్ న్యూస్)** వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు ఎస్వి మోహన్ రెడ్డి స్వగృహమునందు ఇటీవల స్టేట్ అంగన్వాడి వింగ్ సెక్రెటరీ నియమించబడ్డ మంజులత గారు ఎస్ వి స్వగృహం నందు ఘనంగా సన్మానం చేసారు. ఈ సందర్భంగా ఎస్ వి మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆరు నెలల్లోనే కూటమి ప్రభుత్వం ప్రజా కంటక నిర్ణయాలు తీసుకుని ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్నదిని భవిష్యత్తు వైఎస్ఆర్సిపి పార్టీ దేనిని, కార్యకర్తలు ఎవరు నిరుత్సాహపడకుండా ప్రజా సమస్యలను గుర్తించుకుని వాటి పరిష్కారం కొరకు అధికారులను కలవాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి అండగా నిలవాలని కోరారు కార్యకర్తలకు తాను అండగా ఉంటాను, కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్త తాను గుర్తుంచుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు మరియు ఎస్వీ యూత్ భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్డీటీకి అండగా నిలుద్దాం

**అనంతలో క్రికెటర్ల భారీ ర్యాలీ - కేంద్రం వెంటనే ఎఫ్.సి.ఆర్.ఏ పునరుద్ధరణ చేయాలి**

**ఆర్డీటీకి అండగా పోరాటం మరింత ఉధృతం చేస్తాం -జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి**









**అనంతపురం క్రీడలు జూన్ 22 ( రిపబ్లిక్ న్యూస్ )** నగరంలో క్రికెటర్ల ఆధ్వర్యంలో జిల్లాలో విశిష్ట సేవలు అందించిన రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆర్డిటికీ మద్దతుగా పెద్ద ఎత్తున భారీ ర్యాలీని నిర్వహించారు. ఆర్డీటీకి అండగా నిలుద్దాం ర్యాలీ ఆదివారం ఉదయం క్లాక్ టవర్ దగ్గర గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ర్యాలీని ప్రారంభించారు.ఎన్నడూ లేని విధంగా సీనియర్ క్రికెటర్లు ఆర్డిటి కోసం కదం తొక్కారు. వివిధ ప్రాంతాల నుంచి యువ క్రికెటర్లు అసోసియేషన్ సభ్యులు మాజీ రంజీ క్రీడాకారులు ప్రస్తుత రంజీ క్రీడాకారులు మహిళా క్రికెటర్లు పెద్ద ఎత్తున పాల్గొని సేవ్ ఆర్డిటి అంటూ నినాదాలు చేశారు. జిల్లా క్రికెటర్ల ర్యాలీ నగరంలోని టవర్ క్లాక్ నుంచి ప్రారంభమైన కలెక్టర్ కార్యాలయం ముందు ఉన్న విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం వరకు సాగింది..ఈ సందర్భంగా జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఆర్డిటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఆర్డిటికీ అన్ని విధాలుగా క్రికెటర్లందరు తోడుగా ఉంటామని వారి సేవలు జిల్లాలో కొనసాగాలని డిమాండ్ చేశారు . అనంతరం మాజీ అధ్యక్షులు పగడాల మల్లికార్జున మాట్లాడుతూ జిల్లాలో గత 50 సంవత్సరాలు పైగా ఆర్డిటి అన్ని వర్గాల ప్రజలకు సేవ చేసిందని ఇప్పుడు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఆర్డిటికీ అండగా ఉంటూ జిల్లాలో ఆర్డీటీ కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ కేంద్రం వెంటనే ఆర్డీటీ సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ పునరుద్ధరణ చేయాలని ఆర్డీటీకి అండగా నిలుదాం ర్యాలీను విజయవంతం చేసినందుకు మచ్చా రామలింగారెడ్డి సభాధ్యక్షులు ధన్యవాదాలు తెలిపారు రాబోవు రోజుల్లో మరిన్ని ర్యాలీలు సీనియర్ క్రికెటర్లు నిర్వహిస్తారని ఆర్డిటి జిల్లాలో పని చేసేంతవరకు మా క్రికెటర్లు పోరాటం కొనసాగుతుందని జిల్లాలోని సీనియర్ క్రికెటర్లు అందరూ సహకరించాలని మచ్చా కోరారు ఐపీఎల్ క్రీడాకారుడు విజయకుమార్ మాట్లాడుతూ ఆర్డిటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు.జిల్లా కార్యదర్శి భీమలింగారెడ్డి మాట్లాడుతూ జిల్లా




వ్యాప్తంగా ఉన్న క్రికెటర్లతో ఆర్డీటీకి అండగా నిలుదాం ర్యాలీని నిర్వహించి ఆర్డీటీకి అండగా క్రికెటర్లు నిల్వడం గర్వకారణం అని అన్నారు. ర్యాలీ కి ముందు ప్రస్తుతం సీనియర్ ఆడుతున్న రంజి క్రికెటర్లు వినయ్ కుమార్, మచ్చా దత్త రెడ్డి, వీరారెడ్డి దీపక్ ర్యాలీ ముందు భాగంలో ఉంటూ ఫాదర్ ఫెర్రర్ విగ్రహం వరకు పాల్గొని యువ క్రికెటర్లకు స్ఫూర్తినింపారు ఈ కార్యక్రమంలో కోగటం విజయభాస్కర్ రెడ్డి డిప్యూటీ మేయర్, భీమలింగారెడ్డి, నార్పల సత్యనారాయణ రెడ్డి, షాబుద్దీన్, ప్రసాద్ రెడ్డి, రంజి క్రికెటర్లు సురేష్ లు మాట్లాడారు కార్యక్రమంలో సీనియర్ క్రికెటర్లు మాజీ సెక్రటరీ శ్రీనివాసులు, కమలాకర్ నాయుడు, సీతారామారావు రవీంద్రనాథ్ చంద్రమోహన్ రెడ్డి మాజీ రంజీ క్రికెటర్లు ఫయాజ్, షాషావలి, మురళి, సర్దార్, సాగర్, విజయ్ రాజు, దాదా కలందర్, సాదిక్,శ్రీనివాస్ రెడ్డి బాబాదాదు మస్తాన్ శర్మస్ వాలి, నరేష్ మహిళా క్రికెటర్లు, రాధిక, లత, గౌసియా, ధనలక్ష్మి, మంజుల క్రికెట్ కోచ్ లు తదితరులు పాల్గొన్నారు. ఈ ర్యాలీ టవర్ క్లాక్ నుంచి ప్రారంభమై







సప్తగిరి సర్కిల్, ఐరన్ బ్రిడ్జి, సంగమేష్ సర్కిల్ మీదుగా కలెక్టర్ కార్యాలయం ముందు ఉన్న విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం వరకు కొనసాగింది.

# ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభ




**అనంతపురం, జూన్ 22 ( రిపబ్లిక్ న్యూస్ )** అనంతపురం ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓగా పనిచేస్తూ తిరుపతికి సాధారణ బదిలీపై వెళ్లిన డిఐపిఆర్ఓ పి.గురుస్వామిశెట్టి దంపతులకు ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభను ఆదివారం వివేకానంద యోగ కేంద్రం ఆధ్వర్యంలో నగరంలోని ఆర్ట్స్ కళాశాల ఆవరణంలో నిర్వహించారు. డిఐపిఆర్ఓ, శ్రీమతి రేణుక దంపతులకు మెమెంటోలను అందజేసి వివేకానంద యోగ కేంద్రం గురువు ఆంజనేయులు, అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, గురువు డా.శ్రీనివాస్, దివాకర్, డా.లక్ష్మీనారాయణ, తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తిరుపతి డిఐపిఆర్ఓ మాట్లాడుతూ తమ జీవితంలో మర్చిపోలేని విధంగా ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభను నిర్వహించడం పట్ల వివేకానంద యోగ కేంద్రం గురువులకు, యోగా మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నగరంలోని పిటిసి గ్రౌండ్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.వివేకానంద యోగా కేంద్ర , యోగాసన అసోసియేషన్ స్పోర్ట్స్ అసోసియేషన్ లు పాల్గొని సహకారం అందించడాన్ని అభినందిస్తూ ఎం.రాజశేఖర్ రెడ్డిని, దివాకర్, వై.ఆంజనేయులను ఆదివారం ఆర్ట్స్ కాలేజ్ యోగ సాధకులు అందరూ కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యోగ సాధకులు పరదేశి నాయుడు, మల్లికార్జున, గురు స్వామి, రమణ, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే కుట్రలు

**చిరుగుతున్న నీ పుస్తకానికి ముందు బైండింగ్ చేయించుకో జయరాం -మేయర్ మహమ్మద్ వసీం**

**అనంతపురం, కార్పొరేషన్ జూన్ 22 ( రిపబ్లిక్ న్యూస్ )** రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక కూటమి నేతలు అనేక కుట్రలు చేస్తున్నారని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు.తన క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో పరిస్థితులు చూస్తుంటే మన ఆంధ్రలో ఉన్నామా,బీహార్ లో ఉన్నామా అనే భావన ఏర్పడుతుందన్నారు.దేశంలో అన్ని రాష్ట్రలలోను అంబేద్కర్ రాజ్యాంగం అమలు చేస్తుంటే రాష్ట్రంలో మాత్రం రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను




ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో పర్యటించే సందర్భంలో సరైన రక్షణ కల్పించకుండా ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు.40ఏళ్ల రాజకీయ చరిత్ర కలిగి ఉన్నానని చెప్పుకునే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన స్థాయిని మరిచి ప్రతిపక్ష నేతను భూస్థాపితం చేస్తానని మాట్లాడుతున్నారని విమర్శించారు.. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా అని ప్రశ్నించారు. అదే విధంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వైసీపీ నేతలు సరెండర్ కావాలని లేదంటే రెడ్ బుక్ తెరుస్తా అంటూ బెదిరించే ప్రయత్నం చేస్తున్నారని,ముందు మీ బుక్ లో చినిగి పోతున్న పేజీలు బైండింగ్ చేయించుకోవాలని,మళ్ళీ రెడ్ బుక్ తెరుద్దువు అని ఎద్దేవా చేశారు.మీ బెదిరింపులకు ఎవరూ భయపడే పరిస్థితి లేదన్నారు.ప్రజలు అన్ని గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో సరైన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో కార్పొరేటర్లు అనిల్ కుమార్ రెడ్డి, రహంతుల్లా, కమల్ భూషణ్,ఇషాక్,వైసీపీ నాయకులు కాకర్ల శీనా తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీటీకి అండగా నిలుద్దాం : క్రికెటర్లు, పేరెంట్స్

## ఎఫ్.సి.ఆర్.ఏ ను కేంద్రం వెంటనే పునరుద్ధరించాలి -ఏ ఎస్ వి కమిటీ సభ్యులు






**అనంతపురం, జూన్ 22 ( రిపబ్లిక్ న్యూస్ )**
నగరంలో క్రికెటర్ ల పేరెంట్స్ ఆధ్వర్యంలో ఆర్డీటీ కి ఎఫ్.సి.ఆర్.ఏ ను కేంద్రం పునరుద్ధరించాలని ఆదివారం క్రికెటర్ లు, పేరెంట్స్ భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన క్రికెటర్ లు , వారి పేరెంట్స్ ర్యాలీ లో పాల్గొని సేవ్ ఆర్ డి టి అంటూ నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వం నిలిపివేసిన ఎఫ్ సి ఆర్ ఏ ను పునరుద్ధరించాలని హెూరెత్తిన నినాదాలతో తెలిపారు. ఈ ర్యాలీ టవర్ క్లాక్ నుంచి కలెక్టర్ కార్యాలయం ముందు ఉన్న విన్ సెంట్ టెర్రర్ విగ్రహం వరకు ఈ ర్యాలీ సాగింది.అనంతరం. విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి క్రికెటర్ ల పేరెంట్స్ పూల మాలలు వేసి ఘన నివాళుల ర్పించారు.

### అనేక రంగాలలో ఆర్ డి టి ఎన్నో సేవలు

**-కనగానపల్లి దాసరి నాగరాజు**

ఈ సందర్భంగా దాసరి నాగరాజు మాట్లాడుతూ
గత 55 సంవత్సరాలుగా జిల్లాలో ఉన్న బడుగు బలహీన వర్గాలకు, ఆర్డీటీ సంస్థ విద్య, వైద్యం, గృహ నిర్మాణాలు, క్రీడారంగంలో ఇలా అనేక రంగాలలో ఎన్నో



సేవలందిస్తోందన్నారు జిల్లాలో పేద ప్రజలకు సేవలు అందించిన ఆర్ డి టి సంస్థకు నిలిపివేసిన ఎఫ్.సి.ఆర్.ఏ ను వెంటనే కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరించాలని కనగానపల్లి దాసరి నాగరాజు అన్నారు. ప్రతి ఒక్కరూ ఆర్డీటీ అండగా నిలవాలన్నారు.

### ఆర్డిటి సేవలను జిల్లా ప్రజలు మరవరాదు

**-డా. సిగిలిరేవు రామాంజనేయులు**

ఈ సందర్భంగా డా. సిగిలిరేవు మాట్లాడుతూ జిల్లా ప్రజలు ఆర్ డి టి సేవలను మరువరాదని , ఆర్డిటి జిల్లా ప్రజలకు ఎన్నో ఎనలేని సేవలను అందించిందన్నారు ఆర్డిటి అందించే సేవలను మరింత ముందుకు తీసుకు వెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని అందుకోసం ఎఫ్ సి ఆర్ ఏ నిధులు వెంటనే విడుదల చేయాలని తెలిపారు.
ఈ ర్యాలీలో క్రికెటర్ ల పేరెంట్స్ సభ్యులు దాసరి నాగరాజు, డా.సిగిలిరేవు రామాంజనేయులు, డా.జె. శ్రీనివాసులు,వర్ల శంకర్, సాకే మల్లికార్జున, శేఖర్, ముత్యాలు, నాగరాజు,శ్రీనివాసులు,శ్రీరాములు, రమేష్,రామాంజనేయ రెడ్డి,కృష్ణారెడ్డి, కుల్లాయప్ప, రామమోహన్ రెడ్డి,నరేష్,నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.టవర్ క్లాక్ నుంచి ప్రారంభమై ఈ ర్యాలీ సప్తగిరి సర్కిల్, ఐరన్ బ్రిడ్జి, సంగమేష్ సర్కిల్ మీదుగా కలెక్టర్ కార్యాలయం ముందు ఉన్న ఇన్సెంట్ ఫెర్రర్ విగ్రహం వరకు సాగింది,

# వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం పాలకవర్గానికి నూతన నేతలు ఏకగ్రీవ ఎన్నిక

## చవట నాగేశ్వరరావు అధ్యక్షుడు, వనమా నరసింహారావు సెక్రటరీ, మారం వెంకట సత్యనారాయణ కోశాధికారి గా బాధ్యతలు స్వీకరణ



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 22 (రిపబ్లిక్ న్యూస్)** ప్రఖ్యాత వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం పాలకవర్గానికి నూతన కమిటీ ఎన్నికలు శాంతియుతంగా ముగిశాయి. ఈ సందర్భంగా నూతన పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ ఎన్నికల్లో చవట నాగేశ్వరరావు అధ్యక్షుడిగా, వనమా నరసింహారావు (బుల్లబ్బాయ్) సెక్రటరీగా, మారం వెంకట సత్యనారాయణ కోశాధికారిగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ "దేవాలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యం సంస్కృతిక కార్యకలాపాల విస్తరణకు కృషి చేస్తాం" అని తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలియజేశారు. స్థానిక వ్యాపార వర్గం, సంఘసభ్యులు, మహిళా భక్తులు ఈ ఎన్నికలను హర్షాతిరేకాలతో స్వాగతించారు.ఐ

# ఈ నెల 23వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 22 (రిపబ్లిక్ న్యూస్)**
ఈ నెల 23వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.

# రైతుతో కలిసి అరక పట్టిన మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 23 రిపబ్లిక్ న్యూస్**
అందోల్ నియోజకవర్గం అల్లాదుర్గం మండలము లో మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం పర్యటించారు. టేక్మాల్ మండలం ఎల్లంపల్లి తండాకు చెందిన రైతు విఠల్ పత్తి పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కాసేపు రైతుగా మారిన కలెక్టర్.. అరక పట్టి గుంటుక కొట్టారు. పత్తి పంటకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో రైతులకు సరిపడా ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ నియోజకవర్గం మానూర్ మండలం ఎల్గోయ్ గ్రామం నుండీ తూర్కపల్లి గ్రామ భూలక్ష్మి మాత మందిరం వరకు పాదయాత్ర లో పాల్గొన్న డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 23 రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం మానూర్ మండల ఎల్గోయ్ మరియు అతిమ్యాల గ్రామల నుండి ప్రజలు భక్తులు తుర్కపల్లి భూ లక్ష్మమ్మ మాత కొరకు నిండు కలశాలతో సంవత్సరం మాదిరిగా గ్రామస్తులు పాదయాత్రలో పాల్గొని వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పండి ప్రజలు సుఖసంతోషాలతో వెలుగొందాలని ఆ భూ లక్ష్మమ్మ మాతను దర్శించుకునీ పూజలో పాల్గొని మాత ఆశీస్సులు పొందినరు.ఈ కార్యక్రమం నిర్వహించినందుకు గ్రామస్తులకు శు భాకాంక్షలు తెలియజేసిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి,వారితోపాటు దత్తు గౌడ్ మాజీ ఎంపీటీసీ,ఈశ్వరప్ప మాజీ సర్పంచ్ లక్ష్మ రెడ్డి ,శివాజి పటేల్,అశోక్ డీలర్,ఆకాష్ యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షులు ,నర్సింహా రెడ్డి,అంజయ్య. రాజుయాదవ్,రమేష్,రాంచ్చేదర్ ,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో దేవాలయానికి కుర్చీలు బహుకరణ



**నందిగామ జ్రూన్ 22 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ పల్లగిరి కొండపై కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఈరోజు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వాసవి సభ్యులు పులిపాటి వెంకటేశ్వరరావు సంధ్యారాణి దంపతులు దేవాలయానికి కుర్చీలు బహుకరణగా ఇచ్చారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు దేవస్థానం కమిటీ సభ్యులు పాల్గొన్నారు దేవస్థానం సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు శుభాకాంక్షలు తెలియజేశారు.

# 23వ తేదీన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**
**జూన్ 23 రిపబ్లిక్ న్యూస్**



సంగారెడ్డి కేంద్రంలో సంగారెడ్డి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో 23వ తేదీన ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ప్రావీణ్య ఆదివారం ఓ ప్రకటనలు తెలిపారు. ఉదయం 10: 30 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు అధికారులు నేరుగా వినతి పత్రాలు స్వీకరిస్తారని చెప్పారు. సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నూతన వస్త్రధారణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేమహారెడ్డి భూపాల్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 23 రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గంకల్హేర్ మండలం మిరా?న్ పేట్ గ్రామానికి చెందిన రవి గౌడ్ కుమారుడు మరియు కూతురి నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన . నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి, వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, మాజీ సర్పంచ్ పండరి, మాజీ ఉపసర్పంచ్ రాజు, మహేందర్ గౌడ్, చిన్న, మౌలానా, సంతోష్ తదితరులు ఉన్నారు.

# పలుకుటుంబలను పరామర్శించి ధైర్యము చెప్పిన బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 23 రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం ఖానాపూర్ (కె) గ్రామానికి చెందిన ఉప్పరి లక్ష్మణ్ మరియు ఖాదర్ సాబ్ మరణించినందున వారి ఇంటిని వెళ్ళి వారి కుమారుడు మరియు వారి కుటుంబను పరామర్శించి సభ్యులకుమనోధైర్యం తెలిపి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి లి వారితోపాటు మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి గ్రామ పార్టీ అద్యక్షులు ఉప్పరి బాలరాజు ఉప్పరి మోహన్ వడ్ల బ్రహ్మం మరియు వారి కుటుంబ సభ్యులున్నారు తదితరులు ఉన్నారు.



# బహు జనసేన వ్యవస్థాపక అధ్యక్షులు... చందు జన్మదిన వేడుకలు ఘనంగా కుప్పంలో

**శాంతిపురం( రిపబ్లిక్ న్యూస్) జూన్ 22**
బహుజనుల పాలిట ఆపద్బాంధవుడు బహుజన సేన వ్యవస్థాపకులు, శ్రీ చందు అన్న గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన కుప్పం నియోజకవర్గ బహుజనసేన నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి గోవిందప్ప గారు,చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు కుమార్ తిప్పరాజు, రంగప్ప, హంసగిరి, తిప్పన్నా,వెంకటేష్, దొ రప్ప, చిన్న, వెంకటేష్ అయ్యప్ప,శ్రీనాథ్ బాబు, గురుమూర్తి,తదితరులు పెద్ద సంఖ్యల అభిమానులు పాల్గొనడం జరిగింది.





# కెనరా బ్యాంకు దగ్ధమైన ఘటన స్థలాన్ని

## పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య.





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 22 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట పట్టణంలో కోదాడ రోడ్డులో కెనరా బ్యాంక్ దగ్ధమైన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వెంటనే స్పందించి సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా బ్యాంకు సిబ్బందితో మాట్లాడి, దగ్ధానికి కారణాలు మరియు నష్టంపై వివరాలు తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన తీరును అధికారులు వివరించగా, బాధితులకు అవసరమైన సహాయం అందించాలని సంబంధిత శాఖలకు సూచించారు. తక్షణమే స్పందించి ఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పి వేయడంతో జగ్గయ్యపేట ఫైర్ సిబ్బందిని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ప్రత్యేకంగా అభినందించారు.

# జగ్గయ్యపేట లో రైతు బజారు వద్ద హత్య



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి,జూన్ 22 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేటలో రైతు బజారు వద్ద హత్య.రాత్రి రాళ్ళ తో కొట్టి హత్య చేసిన గుర్తు తెలియని వ్యక్తులు. వైన్స్ వద్ద జరిగిన గొడవ హత్య కు దారి తీసినట్లు పోలీసుల అనుమానం.మృతుడు అబిమాళ్ల వెంకయ్య(32) గా గుర్తింపు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

# అంగిరేకుల వెంకటరామయ్య కు

## సి యం సహాయనిది చెక్ ఇచ్చిన శ్రీరాం తాతయ్య.



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 22 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట మండలం, పోచంపల్లి గ్రామానికి చెందిన అంగిరేకుల వెంకటరామయ్య ఇటీవలె అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స చేయించుకుని ఆ మెడికల్ బిల్లులను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సిఫార్సు లెటర్ ద్వారా సీఎం సహాయ నిధికి అప్లై చేయగా ఈరోజు సీఎం సహాయ నిధి నుండి మంజూరైన 25 వేల రూపాయల చెక్కును శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసంలో వారి చేతులు మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

## గంటల వ్యవధిలో హత్య కేసులో నిండితుడిని

# అరెస్ట్ చేసిన జగ్గయ్యపేట పోలీసులు

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 22 (రిపబ్లిక్ న్యూస్)**
ఈ రోజు తెల్లవారు జామున జగ్గయ్య పేట పోలీస్ స్టేషన్ కు క్రిస్టియన్ పేట కు చెందిన అభిమల్ల మణి. అనే మహిళ జగ్గయ్యపేట పోలీస్ స్టేషన్ కు వచ్చి తన కుమారుడు వెంకయ్య జగ్గయ్యపేట కురగాయల మార్కెట్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర చనిపోయి ఉన్నారు.అని తెలిసిన వారు చెప్పగా వెళ్లి చూడగా వెంకయ్య తలకు బలమైన రక్త గాయంతో, రక్తపు మడుగులో బోర్లా పడి చనిపోయి ఉన్నాడని, పక్కన ఒక రాయి పడి ఉండి, దానికి రక్తం అంటే ఉన్నది. సదరు రాయితో తన కుమారుని తల మీద బలంగా కొట్టి చంపినట్లుగా ఉన్నట్లు, సదరు సంఘటన పై విచారించి నిండితుడిని అరెస్ట్ చేసి న్యాయం చేయాలని ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినారు. ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర బాబు ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు జగ్గయ్యపేటలో ఏర్పాటు చేసిన అధునాతన సాంకేతిక పరిజ్ఞానం సి.సి.కెమెరాల ఆధారంగా జరిగిన సంఘటనను



పరిశీలించి కేవలం ఫిర్యాదు అందిన గంటల వ్యవధిలో నిండితుడిని గుర్తించి అదుపులోనికి తీసుకుని విచారించి అరెస్ట్ చేయడం జరిగింది.

**నిండితుడి వివరాలు:**జగ్గయ్యపేట, విలియంపేటకు చెందిన అల్లూరి కృష్ణ (50 సం) వివరాల్లోకి వెళితే. మృతుడు వెంకయ్య కాగితాలు ఏరుకుని జీవనం సాగిస్తున్నట్లు, మద్యం తాగే అలవాటు ఉంది, ప్రతిరోజు పని చేయగా వచ్చిన డబ్బులతో మద్యం తాగేవాడు. ఈ క్రమంలో చెప్పులు కుట్టుకునే జగ్గయ్యపేట, విలియంపేటకు చెందిన అల్లూరి కృష్ణ (50 సం) తో పరిచయం ఏర్పడి స్నేహంగా ఉండేవారు. ఈ నేపథ్యంలో ది 21.06.2025 తేదీన రాత్రి సమయంలో బ్రాందీ షాప్ వద్ద ఇద్దరు మద్యం తాగి గొడవపడినారు, ఆ సమయంలో అల్లూరి కృష్ణ వెంకయ్యను ఎలాగైనా చంపుతాను అని బెదిరించగా అక్కడ ఉన్నవారు విడదీసి పంపినారు అనంతరం. ది 22/06/2025 తేదీన తెల్లవారు జామున 5 గంటల ప్రాంతంలో అంబేద్కర్ విగ్రహం వెనక ఒంటరిగా ఉన్న వెంకయ్యను కృష్ణ రాయితో కొట్టి చంపి పారిపోయినాడు జగ్గయ్యపేట పోలీసు వారు సీ.సీ. కెమెరాల ఆధారంగా కేవలం గంటల వ్యవధిలో నిందితుడును గుర్తించడం సాంకేతిక ఆధారాల ఆధారంగా చేసుకొని అదుపులోకి తీసుకొని విచారించి అరెస్టు చేయడం జరిగినది. గంటల వ్యవధిలో నిందితున్ని అరెస్టు చేయటం కీలకంగా వ్యవహరించిన అధికారులు సిబ్బందిని ఉన్నత అధికారులు అభినందించారు.

# శేషారావు కుమార్తె పుష్పావతి వేడుకలులో

## పదవ తరగతి క్లాస్మేట్స్ సందడి



**కాకినాడ జిల్లా ప్రతినిధి జూన్ 22. (రిపబ్లిక్ న్యూస్)**ం కాకినాడ జిల్లా ఈ కొత్తపల్లి మండలం. శ్రీరాంపురం గ్రామంలో ఈరోజు. కొప్పిశెట్టి శేషారావు. పుష్పావతి. వేడుకలలో. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు. ఓకే స్కూల్లో చదువుకుని చాలాకాలం తర్వాత. స్నేహితుడు. కుమార్తె పుష్పవతి వేడుకలలో మనమంతా కలిసి సందడి చేయడం. చాలా ఆనందకరంగా ఉందని స్నేహితులంతా సంతోషంగా ఆనందాన్ని వ్యక్తం చేశారు

## రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన వర్కింగ్ ప్రెసిడెంట్ కు సత్కారం



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 22 (రిపబ్లిక్ న్యూస్)**విజయవాడ రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన కేంద్ర కార్యాలయంలో ఇటీవల అమెరికా పర్యటనను ముగించుకు వచ్చిన వర్కింగ్ ప్రెసిడెంట్ గార్లపాటి విజయ్ కుమార్ ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వేమూరి ఆనంద్ సూర్య శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన నాయకులు కొంపల్లి కృష్ణ కుమారి, వారణాసి దుర్గా సారథి, ప్రకాష్ నందిరాజు, మంచికంటి ధనలక్ష్మి,బాలాజీ ప్రసాద్, నందిరాజు కల్పన,సుధాకర్ కాశీనాధుని తదితరులు పాల్గొన్నారు.

## శివాలయం గడప పూజలో పాల్గొన్న డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 23 రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం మానూర్ మండల దోసపల్లి గ్రామ శివాలయం గడప పూజలో పాల్గోని శివుని ఆశీస్సులు పొందరు. ఆలయ కమిటీ వారు అర్చకులు గ్రామస్తులతో కలిసి స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలతో శాలువా కప్పి సన్మానం పొందారు ఈ కార్యక్రమం నిర్వహించినందుకు గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలియజేసిన లిడీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి వారితోపాటు బీరదర్ దత్తు లింగారెడ్డి పటేల్.అశోక్ డీలర్. వెంకట్రాంరెడ్డి. సంగప్ప. అజయ్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భార్య మీద అనుమానంతో ఇద్దరు పిల్లలను

# చంపి పారిపోయిన తండ్రి

**ఎన్టీఆర్ జిల్లా మైలవరం ప్రతినిధి, జూన్ 22 (రిపబ్లిక్ న్యూస్)**



ఎన్టీఆర్ జిల్లాలో పిల్లలను చంపి, తాను కూడా ఆత్మహత్య చేసుకుంటున్నానని లేఖ రాసి అందరిని నమ్మించిన తండ్రి రవిశంకర్ కేసులో ట్విస్ట్ రవిశంకర్ బ్రతికే ఉన్నాడనే అనుమానంతో దర్యాప్తు చేసి విశాఖలో అరెస్టు చేసిన పోలీసులు. ఈ నెల 12వ తేదీన ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో తాళం వేసిన గదిలో ఇద్దరు చిన్నారుల మృతదేహాలు లభించిన ఘటనలో, తాను కూడా ఆత్మహత్య చేసుకుంటున్నానని తండ్రి రవిశంకర్ లేఖ రాయడంతో మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు ఎంత వెతికినా రవిశంకర్ మృతదేహం లభించకపోవడంతో, అతను బ్రతికే ఉన్నాడనే అనుమానంతో బ్యాంకు లావాదేవీలతో పాటు ఇతర సాంకేతిక అంశాలపై దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు అతని పేరు మీదనే కొత్త సిమ్ కార్డు తీసుకున్నాడని తెలుసుకొని లొకేషన్ ట్రేస్ చేయగా, విశాఖలో ఉన్నాడని గుర్తించి రవిశంకర్ను అరెస్టు చేసిన పోలీసులు భార్యపై అనుమానంతోనే పిల్లలను చంపి పారిపోయినట్టు విచారణలో అంగీకరించిన రవిశంకర్.

## వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థాన పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన ఎం ఎల్ ఏ సౌమ్య





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 22 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణం కాకాని నగర్ ఏపీ ప్రభుత్వం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం పాలకవర్గ అధ్యక్షులుగా చవట నాగేశ్వరరావు కార్యదర్శి బుల్లబ్బాయి కోశాధికారి మారం వెంకట సత్యనారాయణ (ఎండి) ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా వారికి ఎమ్ ఎల్ ఏ తంగిరాల సౌమ్య, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి కూటమి నేతలతో కలిసి పాలకమండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి -ఓబీసీ పాండు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 23 రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా కేంద్రంలో పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో 50% రిజర్వేషన్లు ,బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఓబీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పాండు డిమాండ్ చేశారు.సంగారెడ్డిలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కులగణన చేయడానికి హర్షం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో నాయకులు పాల్గొన్నారు.

## రావూరి సాయి సతీమణి అయిన రావూరి లక్ష్మీ దశ దిన కర్మ కార్యక్రమంలో మండవ కృష్ణకుమారి



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 22 (రిపబ్లిక్ న్యూస్)** చందర్లపాడు మండలం, ముప్పాళ్ళ గ్రామ వాస్తవ్యులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రావూరి సాయి సతీమణి అయిన రావూరి లక్ష్మీ దశ దిన కర్మ కార్యక్రమంలో కూటమి నేతలతో కలసి మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి పాల్గొన్నారు. అనంతరం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆవిడ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ హాస్పిటల్ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అనుమోలు కిషోర్, యనద్రపల్లి శ్రీనివాసరావు, కొండూరు వెంకటరమణ, రాటకొండ రమణ, తదితరులు పాల్గొన్నారు.

## వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ ని పరామర్శించిన.

### బాన్సువాడ మాజీ మంత్రి,ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి బాన్సువాడ జూన్ 23 రిపబ్లిక్ న్యూస్** బాన్సువాడ నియోజకవర్గంవర్ని మండల మార్కెట్ కమిటీ చైర్మన్ ని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి.ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ సురేష్



బాబా గారికి వర్ని లోని వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు పోచారం గారి వెంటా ఉమ్మడి వర్ని మండలాల నాయకులు కార్యకర్తలు ఉన్నారు

## మాజీ కేంద్రమంత్రి కావూరి సాంబశివరావు 60వ వివాహ వార్షికోత్సవ వేడుకలో ఉదయభాను

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 22 (రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, హైటెక్స్ కన్వెన్షన్ సెంటర్ నందు బీజేపీ నాయకులు, మాజీ కేంద్రమంత్రి కావూరి సాంబశివరావు హేమలత గార్ల 60వ వివాహ వార్షికోత్సవ వేడుకకు హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేసిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను, వారి సతీమణి సామినేని విమలభాను వారి తనయులు జనసేన పార్టీ యువనాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్.



# ఆయిల్ పామ్ సాగు పై రైతులకు అవగాహన





**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 22( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని నేరెళ్ల గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో ఆయిల్ పామ్ పంట సాగు లాభాలపై ఉద్యాన వన శాఖ, లోహియా ఎడిబుల్ ఆయిల్స్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. తెలంగాణ లో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించడానికి, పంట మార్పిడి అవసరంతో, వంటనూనెలకు ఉన్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగుపై సబ్సిడీ అందించి, రైతులను ప్రోత్సహిస్తుందని, రైతులంతా ఆయిల్ ఫామ్ పంట సాగు పై దృష్టి పెట్టి, సాగు చేసి అధిక లాభాలు పొందాలని అధికారులు సూచించారు. జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలో సెప్టెంబర్ 4న ఆయిల్ పామ్ ప్యాక్టరీ కి భూమి పూజ చేనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. అనంతరం సదస్సు లో పాల్గొన్న రైతులను మున్నూరుకాపు రైతు సంఘం అధ్యక్షుడు, న్యాయవాది జాజాల రమేష్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానిటరింగ్ ఆఫీసర్ అన్వేష్, అధికారులు మండల ఫీల్డ్ ఆఫీసర్ రమణ, శ్రీయ , రైతులు జంగిలి తిరుపతి, సంపేట నర్సయ్య , వేముల మల్లేశం, బోనగని గంగాధర్, జాజాల రాయనర్సు, చిన్నన్న, ధావన్ పెల్లి ఉషన్న, సాయన్న, బంబన్న , రాజయ్య,బక్కయ్య, లక్ష్మిరాజం,రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ లక్ష్యం దిశగా మోదీ సర్కార్

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 22( రిపబ్లిక్ న్యూస్)**
ప్రపంచ దేశాల సరసన భారత్ వెలిగిపోవడం వెనుక 11 ఏండ్ల మోదీ సర్కార్ చేపట్టిన వికసిత్ భారత్ లక్ష్యం దిశలో భాగమేనని బిజెపి రాష్ట్ర నాయకులు మంచే రాజేష్ అన్నారు. ఆదివారం బుగ్గారం మండలంలోని వెల్గొండ గ్రామ శక్తి కేంద్రంగా ఆ మండల బిజెపి అధ్యక్షులు మేడవేణి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత్ భారత్ రచ్చ బండ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మంచే రాజేష్ మాట్లాడుతూ
వికసిత భారత్ లక్ష్యానికి అనుగుణంగా మోదీ సర్కార్ పాలన దేశ ప్రజలందరికీ అమృత కాలం లాంటిదని మంచే రాజేష్ పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం 11 ఏళ్లలో భారతదేశ దశ, దిశకు మార్చిందని, భారత వైభవాన్ని విశ్వ వేదికపై నిలబెట్టిందని, సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా, వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ప్రధాని మోదీ ప్రయాణం విజయవంతంగా కొనసాగుతుందని అన్నాడు. 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వంలో చేసిన వాగ్దానాలన్నీ కార్యాచరణగా మార్చి, సంక్షేమం నుంచి సంరక్షణ, ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ తో



నాయకత్వ లక్ష్యాలు దేశానికి, ప్రపంచానికి చూపించారన్నారు. అనంతరం బుగ్గారం మండల బిజెపి అధ్యక్షులు మేడ వేణి శ్రీధర్ మాట్లాడుతూ మరుగుదొడ్ల విషయంలో, ఎన్.ఆర్.ఈజి ఎస్ నిర్మాణం చేపడుతున్న సి. సి.రోడ్ల నిర్మాణంలో విద్యుత్ ఎల్ ఈ.డి.ఐ మాక్స్ లైట్ లలో, కిట్ల కానీ జన్ దన్ ఖాతాలలో, ఆరోగ్యశ్రీలో, అన్నదాతల సబ్సిడీ విషయంలో నరేంద్రమోదీ కేంద్ర ప్రభుత్వ సహకారం ఉంటేనే మన రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిలో ముందుకు సాగుతుందని మెడవేణి శ్రీధర్ గుర్తుచేశారు. ఈ రచ్చబండ కార్యక్రమంలో బుగ్గారం మండల కార్యదర్శి పల్లికొండ అనిల్, బుగ్గారం మండల్ ఉపాధ్యక్షుడు పెరిక తిరుపతి, బూతూ అధ్యక్షుడు దావన పెల్లి పోచరాజు, రెంటం శ్రీనివాస్, నాన్నవేణి అంజన్న, శనిగరపు గంగన్న, గోవిందుల మల్లేష్, బొంగురాల బుచ్చన్న, అక్కల శ్రీనివాస్ పోగుల నరేష్, దశర్తి నరేష్, అన్నారపు వెంకటేష్, అక్కల రాజన్న, అప్పాల నరేష్, పుట్ట కొక్కుల రమేష్, అక్కల రాజకుమార్, పదాది కారులు, బీజెపి కార్యకర్తలు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మైనర్ అమ్మాయి పై లైంగిక వేధింపులకు పాల్పడిన

# ఎనిమిది మంది అరెస్ట్, రిమాండ్.

**ఇచ్చోడ పోలీస్ మరియు షీ టీం బృందం స్పెషల్ ఆపరేషన్.**
**బాధితురాలని శారీరకంగా మరియు మానసికంగా వేధించిన యువకులు.**
**గుడియత్నూర్ పోలీస్ స్టేషన్ నందు నిందితులపై పోక్సో కేసు నమోదు.**
**నిందితులలో ఇద్దరు మైనర్లు, ఆరుగురు మేజర్లు.**
**నిందితుల వద్ద నుండి ఏడు మొబైల్ ఫోన్ లు స్వాధీనం.**
**మహిళలకు అండగా ఆదిలాబాద్ షీ టీమ్ బృందం.**
**షీ టీం కొరకై 8712659953 నెంబర్ కు సంప్రదించండి.**
**ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్**















**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
వివరాలలో ఒక మైనర్ అమ్మాయితో చిన్ననాటి నుండి స్నేహం పేరుతో దగ్గరై అమ్మాయితో సోషల్ మీడియా నందు సెల్ ఫోన్ సహాయంతో మైనర్ యువకుడు చాటింగ్ చేయడం జరిగింది, ఆ మైనర్ అమ్మాయితో చేసిన చాటింగ్ ను తల్లిదండ్రులకు ప్రజలకు తెలియజేస్తానని బెదిరించి, అమ్మాయితో నగ్నంగా వీడియో కాల్ చేయాలని బెదిరించి, దానిని రికార్డు చేసి, మైనర్ అమ్మాయి వీడియోను తన స్నేహితులకు ఒకరి తర్వాత ఒకరికి పంపించి రాక్షసానందం పొంది, అమ్మాయిని లైంగికంగా మరియు మానసికంగా వేధించిన ఎనిమిది మందిపై గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ నందు పోక్సో కేసు నమోదు అయిందని ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్ తెలిపారు. వివరాలలో మైనర్ బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు అయింది, మైనర్ బాధితురాలిని స్నేహం పేరుతో సోషల్ మీడియా నందు చాటింగ్ చేసిన మైనర్ యువకుడు, ఈ చాటింగ్ ఆధారంగా మైనర్ అమ్మాయిని వేధించడం బ్లాక్మెయిలింగ్ కి పాల్పడుతూ, తనతో నగ్నంగా వీడియో కాల్ మాట్లాడాలని లేనియెడల చాటింగ్ తల్లిదండ్రులకు ప్రజలకు సోషల్ మీడియా నందు ఉంచుతానని బెదిరించగా, బాధితురాలు నగ్నంగా వీడియో కాల్ చేసిన సందర్భాన్ని రికార్డు చేసుకుని తన స్నేహితులైన మిగిలిన నిందితులతో పంచుకొని రాక్షసానందాన్ని పొందడం జరిగింది. ఈ సందర్భంగా నిందితులు మహిళను వేధించడం, మహిళతో అసభ్యంగా ప్రవర్తించడం, మహిళను లైంగికంగా వేధించడం లాంటివి చేయడంతో షీ టీం బృంద సహాయంతో, గుడిహత్నూర్, ఇచ్చోడ పోలీసులు సీఐ బండారి రాజు ఆధ్వర్యంలో పైన పేర్కొన్నటువంటి ఎనిమిది మందిని అందులో ఇద్దరు మైనర్ లను గౌరవ న్యాయమూర్తి ముందు ఉంచగా రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. మహిళలకు అండగా ఆదిలాబాద్ షీ టీం బృందం ఎల్లవేళలా సహకరిస్తుందని, మహిళలు ఎలాంటి అత్యవసర సమయంలోనైనా 8712659953 నెంబర్ కి సంప్రదించాలని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలు చేసే పనులపై ఓ కంటితో కనిపెడుతూ ఉండాలని, వారి ప్రతి ఒక్క అంశాన్ని పరిగణిస్తూ ఉండాలని తెలిపారు.

**అభియోగము పొందిన వ్యక్తుల పేర్లు:-**

1) మైనర్, s/o రుక్మాజీ. వయస్సు: 16 సంవత్సరాలు.
2) మైనర్, s/o శంకర్, వయస్సు: 15 సంవత్సరాలు.
(మైనర్లను ఇద్దరినీ ప్రత్యేకంగా రిమాండ్ సీడీతో గౌరవనీయ జువెనల్ కోర్ట్ జడ్జి, ఆదిలాబాద్ ముందు హాజరు పరచడం జరిగింది).
ఎ1) సజ్జన్వార్ వంశీ కృష్ణ(20) ,s/o సజ్జన్వార్ బ్రహ్మం.
ఎ2) పవార్ తరుణ్(18) , s/o పవార్ ఐనేశ్ ఏ దినేశ్.
ఎ3) సాబ్లే బాలవంత్ సింగ్(18) , s/o సాబ్లే లఖన్ సింగ్.
ఎ4) గుండల్వార్ వరుణ్(18), s/o గణపతి.
ఎ5) కారడ్ సుధీర్(28), s/o కారడ్ తుల్సిరామ్.
ఎ6)ముర్కుటే విట్టల్(23), s/o విష్ణు.

## అన్ని వర్గాల సంక్షేమమే

# మా ప్రభుత్వ లక్ష్యం

## : సంగారెడ్డి చైర్ పర్సన్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 23 రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి పట్టణంలోనిఅన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని టీజిఐసి చైర్ పర్సన్ అన్నారు. సంగారెడ్డిలోని ప్రభుత్వ అత్యధిక గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అన్ని వాటిల్లో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించేలా కమిటీ సభ్యులు చూడాలని చెప్పారు. సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్ పాల్గొన్నారు.




# పసి పాపపై తెగిపడ్డ ఫ్యాన్

## సిబ్బంది నిర్లక్ష్యం అంటున్న ప్రజలు



**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** గుడిహతన్నూర్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రమాదవశాత్తు సీలింగ్ ఫ్యాన్ పసిపాప తల పై పడిన ఘటన చోటుచేసుకుంది ఆ పాప రెండురోజుల క్రితం జన్మించింది మండలం లోని కొద్దుగూడ గ్రామానికి చెందిన పాయల్ అనే మహిళ రెండు రోజుల క్రితం గుడిహత్నూర్ ప్రాథమిక ఆసుపత్రిలో పండంటి ఆడపిల్లకు జన్మనిచ్చింది అయితే ఉదయం తల్లి, పాప ఉన్న బెడ్ పై ప్రమాదవశాత్తు సీలింగ్ ఫ్యాన్ తెగిపడింది.. ఈ ఘటనలో పాపకు గాయాలు కాగ, చికిత్స కోసం జిల్లా కేంద్రంలోని రిమ్స్ కు తరలించారు వైద్య సిబ్బంది విధులు నిర్వహించే సిబ్బంది నిర్లక్ష్యంతోనే ఈ ప్రమాదంజరిగిందని, హాస్పిటల్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటే ఈప్రమాదం జరిగేది కాదని స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

# రైతు భరోసా డబ్బులు రైతులకు ఇవ్వాలి

**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
వానకాలం పంటలకు పెట్టుబడికి రాష్ట్ర ప్రభుత్వం రైతుల అకౌంట్ లలో వేసిన రైతు భరోసా డబ్బులు బ్యాంకులు రైతులకు ఇవ్వాలని భారాస నాయకుడు సాబ్లే సంతోష్ సింగ్ అన్నారు.ఆదివారం నేరడిగొండ మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతు రుణమాఫీ కానీ రైతుల అకౌంట్లలో పడ్డ రైతు భరోసా డబ్బులను బ్యాంకు అధికారులు హోల్డ్ లో పెట్టి ఆ డబ్బులను రైతులు తీసుకోకుండా అడ్డుకోవడాన్ని ఆయన ఖండించారు. ముందే రుణమాఫీ కాక నష్టపోయిన రైతులు ఇప్పుడు పెట్టుబడి సహాయం అందకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతు భరోసా డబ్బులు రైతులకు అందేలా బ్యాంకులకు ఆదేశాలు జారీ చేసి చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే ముప్పై శాతానికి పైగా ఉన్న రైతుల రెండు లక్షల రుణమాఫీని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.



# నిత్యం నిరుపేద కుటుంబాలకు ఏనలేని సేవలందిస్తున్న జిఎంఆర్ ఫౌండేషన్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 23 రిపబ్లిక్ న్యూస్**నారాయణఖేడ్ నియోజకవర్గం నాగలిగిద్ద మండలం మొర్గి గ్రామం లోసామాజిక సేవా కార్యక్రమాలలో ముందుండే జిఎంఆర్ ఫౌండేషన్ మరోసారి తన మానవతా దృక్పథాన్ని చాటుకుంది. నాగలిగిద్ద మండలం మొర్గి గ్రామానికి చెందిన గొల్ల మల్లప్ప ప్రేమల నిరుపేద కుటుంబానికి నెల రోజుల పాటు సరిపడే నిత్యవసర సరుకులను అందజేసింది.ఈ కార్యక్రమం జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుఱ్ఱపు మచ్చేందర్ సూచన మేరకు నిర్వహించబడింది. ఆ కుటుంబానికి ఆర్థిక మరియు మానసికంగా ధైర్యాన్ని అందించడమే లక్ష్యంగా ఈ సహాయ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో జిఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు పరశురాం రెడ్డి ,8వ వార్డు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తుకారాం,శ్రీనివాస్ సాగర్, భీమ్ ఆర్మీ నారాయణఖేడ్ అధ్యక్షులు అనుముల తుకారాం,మొర్గి గ్రామ పెద్దలు వినోద్ కుమార్,అశోక్,సత్యప్పా, నాభిసాబ్, సెరోమణి,కళ్ళప్ప,గుండప్ప,తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగానిర్వహించారు.సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సహాయం చేయడంలో జిఎంఆర్ ఫౌండేషన్ ఎప్పుడూ ముందుంటుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల కొరకే రేవంత్ రెడ్డి పథకాలు

## కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 23 రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , స్థానిక సంస్థల ఎన్నికల కొరకే ప్రజలను మాయ చేసి అందుకు రైతుబంధుకాని, ఇందిరమ్మ ఇంట్లో భూమి పూజ కార్యక్రమాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని స్థానిక సంస్థల ఎన్నికలు జరగగానే ఈ పథకాలను నిలిపివేస్తారని ప్రజలను అమాయకులను చేసి ఓట్లను దండుకోవాలని చూస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మరియు ప్రజలు కూడా గమనించి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను గ్రహించి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని తెలిపారు. మీకు పేదల మీద చిత్తశుద్ధి ఉంటే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అడ్వాన్సుగా పైసలు వారి అకౌంట్లో జమ చేసి వారికి ఇండ్లను నిర్మించుకునే విధంగా చేయాలని తెలిపారు. ఎన్నికల ముందు ప్రతి రైతుకు ఎకరాకు 15 వేల రూపాయలు రైతు భరోసా పథకం ద్వారా ఇస్తామని చెప్పి ఇప్పుడు ఇవ్వడం లేకుండా రైతులను మోసం చేస్తుందని ప్రభుత్వంపై మండిపడ్డారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు జగదీశ్వర్ చారి, మాజీ ఎంపీటీసీ ముజామిల్, మాజీ సర్పంచులు సంగప్ప, వెంకటేశం, అడ్వకేట్ లక్ష్మణరావు,కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ తదితరులు ఉన్నారు.

# నాగార్జున, ధనుష్ నటన అద్భుతం

## 'కుబేర' సక్సెస్ మీట్ లో చిరంజీవి



ధనుష్, నాగార్జున, రష్మిక మందన్న ప్రధాన పాత్రలలో, విలక్షణ దర్శకుడు శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కిన 'కుబేర' చిత్రం ఇటీవల ప్రేక్షకుల ముందుకొచ్చి మంచి ఆదరణ పొందుతోంది. ఈ సినిమా జూన్ 20న విడుదలైంది. ఈ నేపథ్యంలో, చిత్ర బృందం ఆదివారం హైదరాబాద్‌లో విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ వేడుకకు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరై సందడి చేశారు. ఈ సందర్భంగా ధనుష్.. చిరంజీవి కాళ్లకు నమస్కరించి తన అభిమానాన్ని చాటుకున్నారు.

వేదికపై చిరంజీవి మాట్లాడుతూ, "ఈ సక్సెస్ మీట్ నా సక్సెస్ మీట్‌లా అనిపిస్తోంది, చాలా సంతోషంగా ఉంది. ఇక్కడున్న వాళ్లంతా నాకు తెలిసినవాళ్లే. 'కుబేర' సినిమా గురించి నాగార్జున గతంలోనే నాతో మాట్లాడుతూ, ఇందులో తాను ఓ విభిన్న పాత్ర పోషిస్తున్నానని, ధనుష్ హీరో అని చెప్పాడు. ఈ సినిమా తనకు ఎలాంటి విజయాన్ని అందిస్తుందని అప్పట్లో చెప్పాడో, ఇప్పుడు ఆ విజయాన్ని అందుకున్నాడు. హీరోగానే నటిస్తానని ఎవరూ అనుకోవడం సరికాదు. ఈ కథలో నాగార్జున పాత్రను శేఖర్ ఊహించుకోవడం, దానికి నాగార్జున ఒప్పుకోవడమే ఈ సినిమా తొలి విజయం అని నేను భావిస్తున్నాను," అని అన్నారు. ధనుష్ నటన గురించి ప్రస్తావిస్తూ, "ఒక సన్నివేశంలో బిచ్చగాడి పాత్రలో ఉన్న ధనుష్‌ను నేను గుర్తుపట్టలేకపోయాను. అంతగా ఆ పాత్రలో ఒదిగిపోయాడు. సినిమాలో సన్నివేశాలు చూస్తుంటే వాస్తవ సంఘటనలు చూస్తున్నట్లే అనిపించింది కానీ, సినిమా చూస్తున్నట్లు అనిపించలేదు" అని మెచ్చుకున్నారు. దర్శకుడు శేఖర్ కమ్ములపై ప్రశంసలు కురిపిస్తూ, "శేఖర్ కమ్ముల తీసింది పది సినిమాలే అయినా, ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాడు. దర్శకుడిగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇటీవల నన్ను కలిశాడు. ఓ సినిమా షూటింగ్‌లో నన్ను మొదటిసారి చూశానని, అప్పుడు అక్కడున్న వారిలో తనే ఎత్తుగా ఉండటంతో నేను పిలిచి ఉంటానని నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నాడు. దర్శకుడిని కావాలని అతడు ఆ రోజే నిర్ణయించుకోవడం నాకు గర్వంగా ఉంది. అతని సినిమాలన్నీ వాస్తవికతకు దగ్గరగా ఉంటాయి," అని చిరంజీవి పేర్కొన్నారు.

**చిరంజీవి నా లక్కీ ఛార్మ్: శేఖర్ కమ్ముల**

దర్శకుడు శేఖర్ కమ్ముల మాట్లాడుతూ, "చిరంజీవి గారు నా లక్కీ ఛార్మ్ అయిపోయారు. ఈ వేడుకకు వచ్చినందుకు చాలా థాంక్స్ సర్. కాలేజీ రోజుల్లో మిమ్మల్ని కలిశాను. అప్పుడు మీరు ఇచ్చిన షేక్‌హ్యాండ్ నాకు ఇప్పటికీ గుర్తుంది. ఎప్పటికైనా మీతో సినిమా చేయాలన్న నా కలను ఇటీవల మిమ్మల్ని కలిసినప్పుడు చెప్పాను. మీరు నాకెంతో ఆత్మీయులు అనిపిస్తుంటుంది" అని అన్నారు. సినిమా విజయం గురించి చెబుతూ, "ఇలాంటి విభిన్న కథాంశాన్ని ప్రేక్షకులు ఎలా ఆదరిస్తారోనని కొంత సందేహం ఉండేది. కానీ, మొదటి రోజు మొదటి ఆటతోనే నా అనుమానాలన్నీ పటాపంచలయ్యాయి. ప్రేక్షకులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. మీ రుణం తీర్చుకోలేనిది. మీ ఆదరణే ఇలాంటి మరెన్నో చిత్రాలు తీయడానికి ధైర్యాన్ని ఇస్తుంది. ఎప్పుడూ అండగా నిలిచే మీడియాకు ధన్యవాదాలు" అని తెలిపారు. సంగీత దర్శకుడిగా దేవిశ్రీ ప్రసాద్‌ను




ఎంపిక చేయడంపై కొందరు సందేహాలు వ్యక్తం చేశారని, కానీ ఆయనతో కలిసి పనిచేయాలని అందరికీ ఉంటుందని, తాము గతంలోనే కలిసి పనిచేయాల్సి ఉందని శేఖర్ కమ్ముల వివరించారు. ప్రతి సన్నివేశాన్ని తెలుగు, తమిళ భాషల్లో ఒకేసారి చిత్రీకరించామని తెలిపారు. "మా అమ్మ నాగార్జున నటనను మెచ్చుకుంటూ 'కుర్రాడు బాగా నటించాడు' అంది. ధనుష్ నటనను కూడా ప్రశంసించింది. సినిమా నిడివి ఎక్కువైందని అందరూ అంటుంటే, మా అమ్మ మాత్రం 'మరో 10 నిమిషాలు ఉంటే బాగుండేది' అని చెప్పింది" అంటూ సరదాగా పంచుకున్నారు.

**కుబేర నాకు మరో మెట్టు: రష్మిక**

నటి రష్మిక మందన్న మాట్లాడుతూ, "నా సినీ ప్రస్థానంలో చిరంజీవి గారు ఒక భాగమయ్యారు (ఆమె నటించిన పలు చిత్రాల వేడుకలకు చిరంజీవి హాజరుకావడాన్ని ఉద్దేశిస్తూ). ఏదైనా సినిమా అంగీకరించే ముందు చాలా సందేహాలు ఉంటాయి. కానీ, 'కుబేర' విషయంలో అలాంటిదేమీ లేదు. దర్శకుడు ఎలా చెబితే అలా సమీర పాత్రను పోషించాను. ఇలాంటి పాత్ర నాకు దక్కినందుకు నాకే ఆశ్చర్యంగా ఉంది. నటిగా నన్ను మరో మెట్టు ఎక్కించిన చిత్రమిది. శేఖర్ గారు, నాగార్జున గారు, ధనుష్ గారు, సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ గారు.. ఈ సినిమాకి మూల స్తంభాల్లాంటి వారు," అని ప్రశంసించారు.



## విజయ్ దేవరకొండపై అట్రాసిటీ కేసు

టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ తాజాగా మరో వివాదంలో చిక్కుకున్నారు. ఇటీవల నిర్వహించిన 'రెట్రో' ప్రీరిలీజ్ వేడుకల్లో ఆయన చేసిన వ్యాఖ్యలపై గిరిజన సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. విజయ్ దేవరకొండ వ్యాఖ్యలు ఆదివాసీలను అవమానించేలా ఉన్నాయని మండిపడుతున్నాయి. దీనిపై ఆదివాసులు, గిరిజన సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేయడంతో పాటు చాలాచోట్ల ఆ సంఘాల ప్రతినిధులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ల కింద విజయ్ దేవరకొండపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. హీరో వ్యాఖ్యలపై విచారణ జరిపుతున్నట్లు వారు వివరించారు.తమిళ హీరో సూర్య నటించిన 'రెట్రో' మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ లో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్ర దాడిని ఖండిస్తూ కొన్ని కామెంట్స్ చేశారు. 'పాకిస్తాన్ మీద ఇండియా ఎటాక్ చేయాల్సిన పనే లేదని.. అక్కడి ప్రజలకు విరక్తి వచ్చి వాళ్ల ప్రభుత్వం వాళ్లే మీద ఎటాక్ చేస్తారన్నారు. కరెంట్, నీళ్లు లేకుండా ఆ దేశంలో పరిస్థితులు ఇదే విధంగా కంటిన్యూ అయితే..500 ఏళ్ల క్రితం ట్రైబల్స్ కొట్టుకున్నట్లు బుద్ధి లేకుండా, పని లేకుండా కొట్లాడుతారన్నారు. మనమంతా సమష్టిగా కలిసి ఉండాలి' అని అన్నారు. విజయ్ దేవరకొండ ఆదివాసులను అవమానించేలా మాట్లాడారని ట్రైబల్స్ లాయర్స్ అసోసియేషన్ బాపూనగర్ అధ్యక్షుడు కిషన్‌రాజ్ చౌహాన్ కిషన్ సహా గిరిజన సంఘాలు తప్పుబట్టాయి.

## నిజ జీవితంలా తెరపై కనిపించాలనుంది

### కానీ సాధ్యం కాదన్న డిప్యూటీ సీఎం



ప్రముఖ నటుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన సినీ, రాజకీయ ప్రస్థానంపై పలు ఆసక్తికర విషయాలను ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. తాను ఇప్పటివరకు పోషించిన పాత్రల్లో ఏ ఒక్కటీ తనకు పూర్తిస్థాయిలో సంతృప్తినివ్వలేదని ఆయన వ్యాఖ్యానించారు.

పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "ఇప్పటిదాకా నేను చేసిన ఏ పాత్ర కూడా నా మనసుకు పూర్తిగా దగ్గరవ్వలేదు. ప్రతి పాత్రలోనూ కొన్ని అంశాలు మాత్రమే నాకు నచ్చాయి. నిజ జీవితంలో నేను ఎలా ఉంటానో, తెరపైనా అలాగే కనిపించాలని నా కోరిక. కానీ, సినిమాల్లో అది కుదరకపోవచ్చు. అలాంటి సినిమాకు జనాదరణ లభించదేమో!" అని అన్నారు.భారతీయ సినిమా రంగం గురించి మాట్లాడుతూ, ఒకప్పుడు బాలీవుడ్‌లో దేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే మంచి చిత్రాలు వచ్చేవని గుర్తుచేశారు. "ప్రస్తుతం 'దంగల్' వంటి ప్రభావవంతమైన సినిమాలు రావడం లేదు. ప్రేక్షకుల అభిరుచులకు తగిన కథలను అందించడంలో వారు వెనుకబడుతున్నారేమో!" అని అభిప్రాయపడ్డారు.నటన నుంచి రాజకీయాల్లోకి ప్రవేశించడం గురించి పవన్ వివరిస్తూ, తన తండ్రి తనకు స్ఫూర్తి అని తెలిపారు. "నేను నటుడిని కావాలని గానీ, సినిమాల్లోకి రావాలని గానీ ఎప్పుడూ అనుకోలేదు. మాది ఒక మధ్యతరగతి కుటుంబం. మా నాన్నగారు ప్రభుత్వ ఉద్యోగి, ఆయనకు కమ్యూనిస్టు భావజాలం ఉండేది. ఆయన ప్రభావం వల్లే మా కుటుంబ సభ్యులందరికీ రాజకీయాలపై కొంత అవగాహన ఏర్పడింది. నేను అనుకోకుండానే సినిమాల్లోకి అడుగుపెట్టినా, నా దృష్టి ఎప్పుడూ సమాజంపైనే ఉండేది. ఆ ఆలోచనల నుంచే రాజకీయాల్లోకి ప్రవేశించాను" అని పవన్ కల్యాణ్ వివరించారు.



## పెళ్లయ్యాక అవకాశాలే కరువయ్యాయి

అదితి రావు హైదరి పెద్దగా పరిచయం అక్కర్లేని పేరు. సమ్మోహనం, చెలియా లాంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు కూడా బాగానే దగ్గరైంది. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో సినిమాలు చేస్తున్న అదితి రావు హైదరి కెరీర్లో ప్రస్తుతం సినీ ఆఫర్లు కరువయ్యాయి. ఒకప్పుడు వరుస సినిమాలతో బిజీగా ఉన్న అదితి ఇప్పుడు చేతిలో పెద్దగా ఆఫర్లు లేక ఖాళీగా ఉంటోంది.గత కొన్నేళ్లుగా సినీ హీరో సిద్ధార్థ్ తో ప్రేమాయణంను నడిపించిన అదితి, గతేడాది అతన్ని పెళ్లి చేసుకుని మరోసారి పెళ్లి జీవితంలోకి ఎంటరైంది. సిద్ధార్థ్ ను పెళ్లి చేసుకున్న తర్వాత తన కెరీర్ ఎలా ఉందనే విషయాన్ని అదితి వెల్లడించింది. రీసెంట్ గా జరిగిన ఓ ఇంటరాక్షన్ లో భాగంగా అదితి తన కెరీర్ గురించి మాట్లాడి హాట్ టాపిక్ గా మారింది.తనకు పెళ్లయ్యాక పెద్దగా ఆఫర్లు రాలేదని, పర్సనల్ లైఫ్ లో పెళ్లి, పిల్లలు లాంటి మైల్ స్టోన్స్ తర్వాత హీరోయిన్లు రెగ్యులర్ గా ఎదుర్కొంటున్న ఛాలెంజెస్ గురించి అదితి మాట్లాడింది. అదితికి అందానికి అందం, టాలెంట్ కు టాలెంట్, భారీ సంఖ్యలో ఫ్యాన్స్ ఉన్నప్పటికీ పెళ్లి తర్వాత తనకు ఆఫర్లు రాకపోవడమేంటని అందరూ ఆశ్చర్యపోతున్నారు.అయితే అదితి అవకాశాలపై మాట్లాడటం ఇదేం మొదటిసారి కాదు, గతంలో కూడా ఓ సారి అదితి ఈ విషయంపై మాట్లాడింది. కాకపోతే అప్పుడు హీరామండి సినిమాలో తన పాత్రకు వచ్చిన గుర్తింపు చూశాక వరుస అవకాశాలు క్యూ కడతాయనుకుంటే అసలు ఆఫర్లే కరువయ్యాయని కామెంట్ చేసింది. ఇప్పుడు పెళ్లయ్యాక ఆఫర్లు రావడం లేదంటోంది. ఏదేమైనా ఈ విషయంలో అదితి మాట్లాడిన తర్వాత ఇండస్ట్రీలో పెళ్లయ్యాక హీరోయిన్లను చూసే విధానంలో మార్పు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.



## 'శక్తిమాన్' లో హీరో అల్లు అర్జున్ కాదట!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, మలయాళ దర్శకుడు బాసిల్ జోసెఫ్ కలయికలో 'శక్తిమాన్' అనే భారీ ప్రాజెక్ట్ తెరకెక్కనుందంటూ గత కొన్ని రోజులుగా సినీ వర్గాల్లోనూ, సోషల్ మీడియాలోనూ జోరుగా ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ ఊహాగానాలకు దర్శకుడు బాసిల్ జోసెఫ్ తాజాగా తెరదించారు. ఈ వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదని ఆయన స్పష్టం చేశారు.గత కొద్ది కాలంగా, అల్లు అర్జున్ తన తదుపరి చిత్రాన్ని మలయాళంలో 'మిన్నల్ మురళి' వంటి విజయవంతమైన సినిమాను అందించిన దర్శకుడు, నటుడు బాసిల్ జోసెఫ్‌తో చేయనున్నారని, అది కూడా 90వ దశకంలో బుల్లితెర ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్న సూపర్ హీరో ధారావాహిక 'శక్తిమాన్' ఆధారంగా ఉండబోతోందని వార్తలు విస్తృతంగా వ్యాపించాయి. ఈ ప్రచారంపై బాసిల్ జోసెఫ్ స్పందిస్తూ, "ఆ కథనాల్లో నిజం లేదు. 'శక్తిమాన్' ప్రాజెక్ట్ పూర్తిగా బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్‌తోనే ఉంటుంది" అని తేల్చిచెప్పారు. దీంతో, ఈ సినిమా రణ్‌వీర్‌తోనే పట్టాలెక్కనుందనే విషయంలో స్పష్టత వచ్చినట్లయింది.నిజానికి, 'శక్తిమాన్' పాత్రతో ఓ భారీ సినిమాను రూపొందించాలని బాలీవుడ్‌లో చాలా కాలంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. గతంలో ఈ పాత్ర కోసం రణ్‌వీర్ సింగ్‌ను సంప్రదించినట్లు వార్తలు వచ్చినా, ఆ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు దర్శకుడి ప్రకటనతో, ఆ సినిమా రణ్‌వీర్ సింగ్‌తోనే ఉండబోతోందని మరోసారి నిర్ధారణ అయింది

# నేతాజీ సిద్ధాంతాలే ఈ దేశానికి ప్రత్యామ్నాయం

**నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలను సాధిస్తాం, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రామినేని రాజునాయుడు.**

**పాణ్యం,ప్రతినిధి,22,జూన్, (ప్రజా రిపబ్లిక్ న్యూస్),** స్థానిక మండలం లోని,నేతాజీ సుభాష్ చంద్రబోస్ 1939 జూన్ 22న స్థాపించిన అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఏ.ఐ.ఎఫ్.బి 86వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పాణ్యంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఎదుట పార్టీ జెండా పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఏ.ఐ.వై.ఎల్ ఏపీ రాష్ట్ర కన్వీనర్ రవీంద్రనాథ్ అధ్యక్షత వహించగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రామినేని రాజునాయుడు , జిల్లా కార్యదర్శి వనం వెంకటాద్రి , ఏ.ఐ.వై.ఎల్ పాణ్యం డివిజన్ అధ్యక్ష , కార్యదర్శులు చిరంజీవి, వనం సుధాకర్, ఏఐవైఎల్ పాణ్యం మండల అధ్యక్షులు హనుమంతు హాజరయ్యారు. అనంతరం రాజునాయుడు మాట్లాడుతూ 1939 సంవత్సరం జూన్ 22వ తేదీన నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారు కులమతాలకు అతీతమైన, అంతరాలు లేని సమ సమాజ స్థాపన కోసం, బావ భౌతిక వాదాలకు అతీతమైన, ప్రకృతి వాద విధానంతో మనిషి జీవనం సాగాలని, దేశభక్తితో కూడిన దేశాన్ని మార్చాలి! దేశాన్ని రక్షించాలి! ప్రకృతి వనరులను ప్రజలకు పంపిణీ చేయాలని, విద్య వైద్యం ప్రభుత్వ రంగంలోనే జరగాలని,, వ్యవసాయరంగం పారిశ్రామికీకరణ సమతూకము ఉన్నప్పుడే సమాజం అభివృద్ధిని సాధిస్తుందని, భారతదేశంలో సోషలిస్ట్ స్థాపన తప్పనిసరిగా జరగవలసి ఉంటుందని ఉద్దేశంతో లక్నో నగరంలో అఖిలభారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. పతాకావిష్కరణ అనంతరం కేకు కట్ చేయడం జరిగింది. కార్యక్రమంలలో పాణ్యం నేతలు సురేంద్ర , ప్రవీణ్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.




## శ్రీ కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వరునికి ప్రత్యేక పూజలు.

**పాణ్యం. ఎస్.కొత్తూరు. ప్రతినిధి ,22. జూన్ (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** పాణ్యం మండలంలోని ఎస్. కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో ఆదివారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల వీరయ్య శర్మ, నారాయణ శర్మ, కంపమల్ల సురేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రాతఃకాల పూజలు, గందం అభిషేక పూజలు, రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం మధ్యాహ్నకాల సమయంలో స్వామివారికి సర్ప సూక్తంతో సుగంధ ద్రవ్యాలతో పంచామృత అభిషేకం, మహా నైవేద్యం, మహా మంగళహారతి ఇవ్వడం జరిగింది. విచ్చేసిన భక్తాదులందరూ విశేషంగా స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శేష ఫణి, శరబయ్య శర్మ, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## మైనర్ బాలికపై మైనర్ బాలుడు అత్యాచారం...

**-పోక్సో కింద కేసు నమోదు.-మండలంలో చిన్నారులపై అత్యాచారాలు పరంపర.**

**-నిందితులకు కఠిన శిక్షలు పడిన తగ్గని అత్యాచారాలు.**

**-2022 నుండి 25 వరకు ముగ్గురు చిన్నారులపై అత్యాచారం.**

**వెలుగోడు జూన్ 22 రిపబ్లిక్ న్యూస్** మండలం లోని గ్రామాలలో అభం శుభం తెలియని చిన్నారులపై అత్యాచారాల పరంపర కొనసాగుతూనే ఉంది. 2022 సంవత్సరం నుండి 2025 సంవత్సరం జూన్ వరకు మండలంలో ముగ్గురు చిన్నారులపై అత్యాచార సంఘటన జరగడం దురదృష్టకరం. నిందితులకు కఠిన జైలు శిక్ష పడినప్పటికీ ఎలాంటి భయం భక్తి లేకుండా ఇలాంటి సంఘటన జరగడం తో మండలంలోని చిన్నారుల తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. పట్టణంలోని ఓ కాలనీకి చెందిన ఐదు సంవత్సరాలు చిన్నారిని 15 సంవత్సరాల బాలుడు శనివారం నాడు అత్యాచారం చేసినట్లు తెలిసింది. ఆదివారం బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆత్మకూరు డీఎస్పీ రామంజి నాయక్, సిఐ సురేష్ రెడ్డి వెలుగోడు పోలీస్ స్టేషన్ చేరుకుని బాధిత చిన్నారిని, చిన్నారి తల్లిదండ్రులను, అత్యాచారానికి పాల్పడిన నిందితుని ,నిందితుడి కుటుంబ సభ్యులను కూడా విచారించినట్లు తెలిసింది. అనంతరం నిందితునిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి, నిందితుడిని అదుపులో తీసుకున్నట్లు తెలిసింది. అదేవిధంగా బాలికను వైద్య పరీక్షల నిమిత్తం వైద్యశాలకు పంపినట్లు తెలిసింది.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం తాత్కలిక రద్దు

**- జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**

**నంద్యాల క్రైం, జూన్ 22, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా పోలీసు కార్యాలయంలో జూన్ 23 వ తేదీ సోమవారం జరగవలసిన" ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమము"ను కొన్ని అనివార్య కారణాలవల్ల తాత్కలికంగా రద్దు చేసినట్లు ఆదివారం జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ, ప్రయాసలతో జిల్లా పోలీసు కార్యాలయంలోని జిల్లా ఎస్పీ కార్యక్రమమునకు రావొద్దని తెలిపారు. జిల్లా ప్రజలు ( ఫిర్యాదుదారులు) ఈ విషయాన్ని గమనించగలరని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. వచ్చే సోమవారం( జూన్ 30 వ తేది ) నుండి జిల్లా పోలీసు కార్యాలయంలో " పోలీసు పి జి ఆర్ ఎస్ కార్యక్రమం" యధావిధిగా కోనసాగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.



# డాక్టర్ రవికృష్ణ కు లయన్స్ క్లబ్ ఆత్మీయ సత్కారం

**-నంద్యాలకు డాక్టర్ రవి కృష్ణ సేవలు వెల కట్ట లేనివి: లయన్స్ క్లబ్**

**- సామాజిక సేవలు నిరంతరం కొనసాగిస్తాం: డాక్టర్ రవి కృష్ణ**

**నంద్యాల జూన్ 22( రిపబ్లిక్ న్యూస్) :** స్థానిక మధుమణి సమావేశ భవనంలో ఆదివారం నంద్యాల లయన్స్ క్లబ్ వార్షిక సర్వసభ్య సమావేశం లో డాక్టర్ రవి కృష్ణకు సభ్యులు ఆత్మీయ అభినందన సత్కారం చేశారు. నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈ అభినందన కార్యక్రమంలో, డాక్టర్ రవి కృష్ణ గత మూడు దశాబ్దాలుగా చేస్తున్న వివిధ సామాజిక, సాంస్కృతిక, క్రీడా సేవలను అభినందిస్తూ, ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక రాష్ట్రస్థాయి కందుకూరి రంగస్థల పురస్కారం మరియు ఐఎంఏ జాతీయ సేవా పురస్కారం అందుకున్న సందర్భంగా నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు గజ మాల, తలపాగా, శాలువలు, జ్ఞాపికలు అందించి ఘన సత్కారం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ సహదేవుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లయన్స్ క్లబ్ సంస్థల మాజీ చైర్మన్,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్, నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు భవనాసి నాగ మహేష్ , కళారాధన ఉపాధ్యక్షులు శ్రీకాంత్, కసెట్టి చంద్రశేఖర్ , కార్యనిర్వాహక కార్యదర్శి రవి ప్రకాష్ , లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ రవి కృష్ణ గత 30 సంవత్సరాలుగా వైద్యునిగా విశిష్ట సేవలు అందించడమే కాకుండా కళారాధన ద్వారా కళా సాంస్కృతిక సేవలు, లయన్స్ క్లబ్ ద్వారా సామాజిక సేవలు, నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం ద్వారా దివ్యాంగుల సేవా కార్యక్రమాలు, ఐఎంఏ ద్వారా వైద్య శిబిరాలు, పలు క్రీడా సంఘాల ద్వారా జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తూ నంద్యాలకు,నంద్యాల ప్రజలకు చేసిన సేవలు వెలకట్ట లేనివన్నారు. సామాజిక, సంక్షేమ సేవా కార్యక్రమాలలో అవిశ్రాంతంగా అలుపెరుగని రీతిలో నిరంతరం చేస్తున్న కృషి విశిష్టమైనదన్నారు. గతంలో కూడా డాక్టర్ రవి కృష్ణ సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పురస్కారం, కళారత్న హంస పురస్కారాలు అందించిన విషయం గుర్తు చేసుకున్నారు. రవి కృష్ణ సేవలను గుర్తించి అవార్డులు అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి లయన్స్ క్లబ్ ధన్యవాదాలు తెలియజేసింది. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ తన కళారంగ,సామాజిక సేవలు, క్రీడా కార్యక్రమాలు,దివ్యాంగుల సేవలను నిరంతరం కొనసాగిస్తానని ప్రకటించారు. లయన్స్ క్లబ్ సభ్యునిగా 30 సంవత్సరాలుగా కొనసాగుతున్నానని, సభ్యులు అందించిన ఆత్మీయ సత్కారానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లయన్స్ సేవా సంస్థల మాజీ చైర్మన్ ఏ వి ఆర్ ప్రసాద్, సూరన సరస్వత సంఘం అధ్యక్షులు సహదేవుడు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, జోన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు భవనాసి నాగ మహేష్, గురు రాజా స్కూల్ డైరెక్టర్ షావలి రెడ్డి, బవిరీసెట్టి శ్రీకాంత్, కసెట్టి చంద్రశేఖర్, కసెట్టి వేణు మాధవ్, రవి ప్రకాష్, ఆంజనేయులు గుప్తా, బైసాని రమేష్, ,కూర ప్రసాద్, పోసిన సుబ్బారావు, రైల్వే రామన్న, వెంకటేశ్వర్లు,రావుస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుంకయ్య, శ్రీరామ డిజిటల్స్ చంద్రమోహన్, బాబురావు, ఇమ్మడి రామకృష్ణుడు, రాహుల్ గ్రాఫిక్స్ చంద్రమౌళీశ్వర రెడ్డి, శివకుమార్ రెడ్డి, ఆడిటర్ వంక దారి భరత్ సోమేసుల నాగరాజు, తోట శ్రీనివాస్, కిషోర్, పవన్, మేడ చంద్రశేఖర్, రత్న కుమార్, రాజ్ పవన్, మనోజ్, వీరాంజనేయులు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




డాక్టర్ రవి కృష్ణ ను సత్కరిస్తున్న ఏవిఆర్ ప్రసాద్

## నంద్యాల జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పోలీసు ఆధ్వర్యంలో

# మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్

**మైనర్ డ్రైవింగ్ చేస్తున్న 18 మందికి ఒక్కొక్కరికి 5000/- జరిమాన..**

**మైనర్లు డ్రైవింగ్ చేయకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి**

**రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు పాటించండి.... సురక్షితంగా గమ్యం చేరండి.**

**ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా**

**నంద్యాల క్రైం, జూన్22, (రిపబ్లిక్ న్యూస్)** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సూచనలతో నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా ఆధ్వర్యంలో ఆదివారం నంద్యాల పట్టణంలో మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నంద్యాల పట్టణ కేంద్రంలోని శ్రీనివాస్ సెంటర్, సంజీవనగర్ గేట్ ,కోవెలకుంట్ల జంక్షన్, వై జంక్షన్, మున్సిపల్ ఆఫీస్, పద్మావతి నగర్ ,సిటీ బస్టాండ్, ఆత్మకూరు బస్టాండ్ గాంధీ చౌక్, బైర్మల్ వీధి మొదలగు ప్రాంతాలలో ముఖ్యమైన కూడలలో నంద్యాల ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ స్పెషల్ డ్రైవ్ లో 18 మంది మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడగా వారి వాహనాలను ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు ఉంచి ఒక్కొక్కరికి 5,000/- జరిమాన విధించడంతో పాటు మైనర్ డ్రైవింగ్ చేసిన వారికి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత,ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నంద్యాల పట్టణ కేంద్రంలో స్కూళ్ళు,కళాశాలలో ముఖ్యమైన కూడళ్లలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో (మోటార్ వాహన చట్టం నిబంధనలు) గురించి దృశ్యమాధ్యమాల ద్వారా, సమావేశాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. కానీ మీలాంటి కొందరు వాటిని పాటించకపోవడం వల్ల మీరు ప్రమాదంలో పడటమే కాకుండా ఇతరులను కూడా ప్రమాదంలో నెట్టివేసే అవకాశం ఉందని కావున మైన డ్రైవింగ్ చేయరాదని పోలీస్ వారి యొక్క మాటలను గడిచిన పెడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కౌన్సిలింగ్ నిర్వహించారు. అత్యుత్సాహంతో అతివేగంగా వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలకు గుర్కె బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవడంతోపాటు, ప్రాణాలు కోల్పోతున్నారు. కావునప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తల్లిదండ్రులకు, మైనర్లకు తెలియజేయడం జరిగింది. తల్లితండ్రులు తమ పిల్లలకు ట్రాఫిక్ రూల్స్ గురించి అవగాహన కల్పించడంతోపాటు మైనర్ డ్రైవింగ్ ను ఎట్టి పరిస్థితులలో ప్రోత్సహించరాదని ఏదైనా అనుకోని విధంగా ప్రమాదం జరిగితే కుటుంబాలలో తీరని నష్టం ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించారు.



## జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు ప్రత్యేక చర్యలు

**- చెడు నడత కలిగిన షీట్ హెూల్డర్స్ కు కౌన్సిలింగ్**





**నంద్యాల క్రైం, జూన్ 22, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో నేరాల నివారణకు, చెడు నడత కలిగిన వ్యక్తుల ప్రవర్తనలో మార్పు తీసుకురావడానికి, సమాజంలో శాంతి భద్రతలను మెరుగుపర్చడానికి నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు పోలీసు అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఈ చర్యలలో భాగంగా, జిల్లా లో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసించే రౌడీలు, డీసీలు, కేడి, మరియు సస్పెక్ట్ షీట్ హెూల్డర్స్‌ను గుర్తించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్‌లో వారికి సత్ప్రవర్తన, చట్టపరమైన జీవన విధానాన్ని అవలంబించాలనే సందేశం అందజేశారు. భవిష్యత్తులో నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు.మరలా మరలా నేరాలను పునరావృతం చేసే వారిపై మరింత కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. చెడు నడత కలిగిన వారి యొక్క ప్రవర్తనలో మార్పు వచ్చేలా చేయడమే కాకుండా, భవిష్యత్తులో సమాజానికి మంచి సేవలను అందించాలని వారికి అవగాహన కల్పించారు."ఇప్పటి వరకు నేర చరిత్ర గల వ్యక్తులు ఇకపై సమాజంలో మంచి పౌరులుగా మారాలని, న్యాయబద్ధమైన జీవన మార్గాన్ని అవలంబించాలని కోరారు. గతంలో చేసిన తప్పులను మరచి, భవిష్యత్తులో శాంతియుతంగా జీవించాలని సూచించారు. నిరంతరం నిఘా కొనసాగించబడుతుందని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని." హెచ్చరించారు. అలాగే, జిల్లా పోలీస్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి వ్యక్తికి తమ బాధ్యతలను వివరించి, నేర నిరోధానికి అవసరమైన చర్యలను వివరిస్తూ వారికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com